RNI : APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 332, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 5, /- మంగళవారం - 10 - మార్చి - 2026

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

## ఢిల్లీ లిక్కర్ స్కామ్...
## కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



సీబీఐ కేసులో నిందితులను

విముక్తి చేసిన రౌస్ అవెన్యూ కోర్టు

కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ

రివిజన్ పిటీషన్ పై వివరణ ఇవ్వాలంటూ

నిందితులకు హైకోర్టు నోటీసులు

## దిగివచ్చిన బంగారం.. భారీగా తగ్గిన వెండి ధరలు

24 క్యారెట్ల బంగారంపై రూ. 1960 వరకు పతనం



కిలో వెండిపై ఒకేసారి

రూ. 5000 తగ్గుదల నమోదు

అంతర్జాతీయ అనిశ్చితి ఉన్నా ధరలు

తగ్గడంపై నిపుణుల ఆశ్చర్యం

## రూ.294 కోట్లతో కృష్ణా నదికి
# వరద రక్షణ గోడ నిర్మాణం
### తాడేపల్లి వాసుల దశాబ్దాల కల సాకారం



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్..

తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

50 వేల మందికి వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం

పైల్-రాఫ్ట్ టెక్నాలజీతో భూకంపాలను తట్టుకునేలా నిర్మాణం

నులకపేటలో రూ.65 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు ఇచ్చిన మరో కీలక హామీని నెరవేర్చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి రిటైనింగ్ వాల్ (వరద రక్షణ గోడ) నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.294.20 కోట్ల అంచనా వ్యయంతో మిగతా..2లో

# వైకాపా హయాంలోని తప్పులను సరిదిద్దుతున్నాం

## పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా?

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు
- రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలి
- క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నాం
- ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిది



నంద్యాల: వైకాపా హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసినట్లు గుర్తు చేశారు. రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. మిగతా..2లో



## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

- వైసీపీ పాలనను చెత్త పాలనగా అభివర్ణించిన నారాయణ
- ఇప్పటి వరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామన్న మంత్రి
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్య

## రాష్ట్రపతికి అవమానం..
## పాత ఫొటోతో మోదీని ఇరుకునపెట్టిన మమత



రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘించారని ప్రధాని మోదీ ఆరోపణ

విమర్శలను ఖండించి, పాత ఫోటోతో ఎదురుదాడికి దిగిన సీఎం మమత



## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్న సంజయ్
- పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని మండిపాటు
- మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్న

హైదరాబాద్: కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో 2లో

# ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు

: ప్రభుత్వానికి కవిత వార్నింగ్

ఖమ్మం వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించిన కవిత

టూరిస్ట్‌గా రాలేదు, సమస్య పరిష్కారమయ్యేవరకూ పోరాడతానని వెల్లడి

కూల్చిన చోటే ఇళ్లు కట్టివ్వాలని ప్రభుత్వానికి డిమాండ్

పేదల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని స్పష్టీకరణ



ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, మిగతా..2లో

## ఏపీలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి
# జగన్ ప్రభుత్వమే కారణం

జగన్ పై మరోసారి విమర్శలు గుప్పించిన షర్మిల

జగన్ హయాంలో లిక్కర్ మాఫియా రాజ్యమేలిందని ఆరోపణ

కంటైనర్ల కొద్దీ మాదకద్రవ్యాలు రాష్ట్రంలోకి వచ్చాయని విమర్శ



అమరావతి: వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరులో నిర్వహించిన 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర'లో భాగంగా ఆమె వైసీపీ ఐదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. జగన్ హయాంలో లిక్కర్ మాఫియా రాజ్యమేలిందని, నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేయడమే కాకుండా రాష్ట్ర ఆదాయాన్ని కూడా కొల్లగొట్టారని ఆమె ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి మిగతా..2లో

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్



- కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్
- ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్
- రుణమాఫీ చేశానని అనుకుంటున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమని వ్యాఖ్య

# భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...!

ఇరాన్ యుద్ధనౌకకు కొచ్చిలో ఆశ్రయం కల్పించడంపై భారత్‌కు టెహ్రాన్ కృతజ్ఞతలు

రాజ్యసభలో పశ్చిమాసియా పరిణామాలపై కీలక ప్రకటన చేసిన జైశంకర్

సాంకేతిక సమస్యల కారణంగా మానవతా దృక్పథంతోనే అనుమతి ఇచ్చామన్న మంత్రి

శాంతియుత వాతావరణం, ఇంధన భద్రత, భారతీయుల రక్షణే తమ ప్రాధాన్యమని స్పష్టీకరణ

సభలో విపక్షాల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడిన జేపీ నడ్డా



ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, కొచ్చి ఓడరేవులో తమ యుద్ధనౌకకు ఆశ్రయం కల్పించినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. రాజ్యసభలో పశ్చిమాసియా పరిస్థితులపై ఆయన కీలక ప్రకటన చేశారు. శ్రీలంక సమీపంలో మిగతా..2లో

# ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలి...

## గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించాం

- ప్రభుత్వానికి మద్దతుగా నిలబడండి
- ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాల
- క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలి
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణలోని స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా, ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు మిగతా..2లో

## ఢిల్లీ లిక్కర్ స్కామ్...
# కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

ఢిల్లీ: దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్లీ కీలక మలుపు తిరిగింది. ఫిబ్రవరి 27న రౌస్ అవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విముక్తి చేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ క్రమంలో సీబీఐ పిటిషన్ పై ఈరోజు హైకోర్టు విచారణ జరిపింది. ఈ విచారణలో భాగంగా ధర్మాసనం కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మిగిలిన నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ రివిజన్ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సీబీఐ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... విచారణాధికారిపై కోర్టు చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, దర్యాప్తు సంస్థ, విచారణాధికారిపై ట్రయల్ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, సీబీఐ కేసులో నిందితులు విడుదలయ్యారు కాబట్టి ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసు విచారణను కూడా నిలిపివేయాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరగా.. హైకోర్టు భిన్నంగా స్పందించింది. సీబీఐ రివిజన్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# దిగివచ్చిన బంగారం..
# భారీగా తగ్గిన వెండి ధరలు

ఢిల్లీ: కొంతకాలంగా నిలకడగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు ఇవాళ ఒక్కసారిగా కుప్పకూలాయి. అంతర్జాతీయంగా పలు అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన లోహాల ధరలు తగ్గడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ రోజు బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఉదయం 10:30 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1960 తగ్గి రూ. 1,61,680కి చేరుకుంది. అలాగే, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1800 తగ్గి రూ. 1,48,200 వద్ద నిలిచింది. దీంతో పసిడి కొనుగోలు చేయాలనుకునే వారికి కాస్త ఊరట లభించినట్లయింది.

వెండి ధరలోనూ భారీ తగ్గుదల

మరోవైపు వెండి ధరలోనూ భారీ తగ్గుదల నమోదైంది. ఇవాళ ఒక్కరోజే కిలో వెండిపై ఏకంగా రూ. 5 వేలు తగ్గింది. ఈ తగ్గుదల తర్వాత హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 2.90 లక్షలకు చేరగా, దేశ రాజధాని ఢిల్లీలో రూ. 2.80 లక్షలుగా ఉంది. స్థిరంగా సాగుతున్న ధరలు ఒక్కసారిగా భారీగా తగ్గడంతో మార్కెట్లో ఆసక్తి నెలకొంది.

## రాష్ట్రపతికి అవమానం..
## పాత ఫొటోతో మోదీని ఇరుకునపెట్టిన మమత

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య రాజకీయ వివాదం మరోసారి తారస్థాయికి చేరింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తమ ప్రభుత్వం అగౌరవం కలిగించిందంటూ ప్రధాని చేసిన విమర్శలకు సీఎం మమత ఒక పాత ఫోటోతో ఘాటుగా బదులిచ్చారు. రాష్ట్రపతి నిలబడి ఉండగా ప్రధాని కూర్చున్న ఫోటోను చూపిస్తూ.. అసలు గౌరవం ఇవ్వనిది ఎవరని ఆమె నిలదీశారు. మార్చి 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా బాగ్డోగ్రా విమానాశ్రయంలో తనకు స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రిగానీ, కేబినెట్ మంత్రులుగానీ రాకపోవడంపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ, టీఎంసీ ప్రభుత్వం ఒక గిరిజన మహిళా రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఆరోపణలను సీఎం మమత తీవ్రంగా ఖండించారు. తాను ప్రజా సమస్యలపై కోల్‌కతాలో ధర్నాలో ఉన్నందునే రాలేకపోయానని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మేయర్ హాజరయ్యారని వివరణ ఇచ్చారు. అంతేకాకుండా, 2024 మార్చిలో ఎల్‌కే అద్వానీకి భారతరత్న పురస్కారం అందించినప్పటి ఫోటోను ఆమె మీడియా ముందు ప్రదర్శించారు. ఆ ఫోటోలో రాష్ట్రపతి నిల్చుని ఉండగా ప్రధాని మోదీ కూర్చుని ఉన్నారని గుర్తుచేస్తూ.. బీజేపీ నేతలు తమకు గౌరవం గురించి నీతులు చెప్పవద్దని ఎదురుదాడికి దిగారు. ఈ రాజకీయ వివాదం ముదురుతున్న నేపథ్యంలో, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. రాష్ట్రపతి పర్యటనలో జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఈ ఘటన పరిపాలనపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో
# చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

అమరావతి: గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ మంత్రి నారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఐదేళ్ల పాలనను 'చెత్త పాలన'గా అభివర్ణిస్తూ, ఆ సమయంలో పేరుకుపోయిన వ్యర్థాల సమస్య రాష్ట్రానికి పెను సవాలుగా మారిందని ఆయన మండిపడ్డారు. వైసీపీ హయాంలో పట్టణాల్లో పారిశుద్ధ్యం పడకేయడం వల్లే నేడు భారీస్థాయిలో చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి, ఇప్పటివరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పది 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్) ప్లాంట్లు ప్రారంభించామని, వాటిలో రెండు పూర్తి చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం ఆ ప్లాంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు రాష్ట్రంలో చెత్త సమస్య ఇంత తీవ్రరూపం దాల్చిందని ఆయన ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఈ సమస్య తలెత్తకుండా ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో అత్యాధునిక వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి
# రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్

హైదరాబాద్: 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు. "నేను రుణ మాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న
## రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్: కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ కీలక ప్రకటన చేయగా, దీనిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు. బండి సంజయ్ తన విమర్శల్లో ప్రధానంగా కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రస్తావించారు. ఓవైపు వేల కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు, అవేమీ పట్టించుకోకుండా ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. దళితులు, గిరిజనులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం, జర్నలిస్టులు, మూసీ బాధితులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని... మరి, మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు దోమల బెడద పెరిగిందని... ప్రజలు తమ పని తాము చేసుకుంటున్నా, కాంగ్రెస్ నేతలు దోమల్లా వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. "నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా
# క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలి...



ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా, ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. క్రీడలకు అవసరమైన మైదానాలు, యూనివర్సిటీ, శిక్షణ తదితర అంశాలపై క్రీడాశాఖకు సంబంధించి ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. రాష్ట్రంలో తలపెట్టిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మైదానాలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడంపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.

గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించాం

'గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి'అని సీఎం ఆదేశించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, క్రీడాకారులకు శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి సైతం పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మద్దతుగా నిలబడండి

'హైదరాబాద్ అత్యంత పురాతన, ప్రాముఖ్యత కలిగిన నగరం. ఆ ప్రాభవం కోల్పోయే ప్రమాదం ఉంది. దీన్ని ఒక సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. బతుకమ్మ కుంటను అభివృద్ధి చేశాం. ఏడాది కిందట బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు ఎలా ఉంది. ఇప్పుడేలా ఉంది'అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. 'ఈ ఒరిజినల్ సిటీని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను చూడండి. ఆ పనులను చూసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి... అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, ఉన్నధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ప్రతిష్టాత్మక మహిళల FIH Hockey World Cup 2026 క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌ను ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రారంభించారు.భారత్‌కు ఉరుగ్వే టీమ్‌కు మధ్య మ్యాచ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే ఆగస్టులో బెల్జియం, నెదర్లాండ్స్‌లో జరగనున్న ప్రపంచ హాకీ కప్ కోసం క్వాలిఫయర్స్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరుగుతున్నాయి. 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న ఈ క్వాలిఫైయింగ్ మ్యాచ్ టోర్నమెంట్‌లో 8 దేశాలు పాల్గొంటున్నాయి. గ్రూప్ - ఏ లో ఆస్ట్రియా, ఇంగ్లండ్, ఇటలీ, కొరియా దేశాలు, గ్రూప్ - బీ లో ఇండియా, స్కాట్‌లాండ్, ఉరుగ్వే, వేల్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు వాకిటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## రూ.294 కోట్లతో కృష్ణా నదికి
# వరద రక్షణ గోడ నిర్మాణం
### తాడేపల్లి వాసుల దశాబ్దాల కల సాకారం

మొదటి పేజి తరువాయి

రూ.294.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నది కుడి వైపున 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు ఈ గోడను నిర్మించనున్నారు. సాధారణ గోడలా కాకుండా భూమిలోకి 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, ఆధునిక పైల్-రాఫ్ట్ సాంకేతికతతో దీన్ని నిర్మిస్తారు. భవిష్యత్తులో 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా, భూకంపాలు సంభవించినా తట్టుకునేలా దీన్ని డిజైన్ చేశారు. ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ సహా పలు లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 50 వేల మంది ప్రజల వరద కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి. అంతేకాకుండా అమరావతిలోని కొన్ని ప్రాంతాలకు, జాతీయ రహదారి 65కు కూడా ఈ గోడ రక్షణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాలతో పాటు మంత్రి లోకేశ్ నులకపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కూడా ప్రారంభించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...!

మొదటి పేజి తరువాయి

శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా' యుద్ధనౌక అమెరికా జలాంతర్గామి దాడికి గురై మునిగిపోయిన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న మరో ఇరాన్ యుద్ధనౌక 'ఐఆర్ఐఎస్ లావన్' భారత్ సాయం కోరింది. అందుకు భారత్ వెంటనే స్పందించి, కొచ్చి పోర్టులో డాక్ చేసేందుకు అంగీకరించింది. దీనిపై స్పందించిన జైశంకర్.. "ఫిబ్రవరి 20న ఇరాన్ మూడు నౌకల కోసం అనుమతి కోరగా, మార్చి 1న కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో మార్చి 4న కొచ్చికి చేరుకున్న ఆ నౌక సిబ్బందికి ప్రస్తుతం భారత నౌకాదళ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నాం. మానవతా దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే" అని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 20, మార్చి 5 తేదీల్లో ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీతో తాను మాట్లాడినట్లు ఆయన సభకు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత్ మూడు విధానాలకు కట్టుబడి ఉందన్నారు. చర్చల ద్వారా శాంతిని నెలకొల్పడం, ఆ ప్రాంతంలో ఉన్న భారతీయుల భద్రత, అలాగే దేశ ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. మరోవైపు, జైశంకర్ ప్రకటన సమయంలో విపక్షాలు వ్యవహరించిన తీరుపై సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విపక్షాలకు జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయాలు, సభలో గందరగోళం సృష్టించడం మీదే ఆసక్తి ఎక్కువని విమర్శించారు. గతంలో వక్ఫ్ బిల్లు, బడ్జెట్ సమావేశాలు, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా విపక్షాలు ఇలాగే సభ నుంచి వాకౌట్ చేశాయని ఆయన గుర్తుచేశారు. ఆత్మనిర్భర్ భారత్ పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని నడ్డా ధ్వజమెత్తారు.

## ఏపీలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి
# జగన్ ప్రభుత్వమే కారణం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని, కంటైనర్ల కొద్దీ మాదకద్రవ్యాలు రాష్ట్రంలోకి వచ్చాయని ఆరోపించారు. రాజకీయ అంశాలపైనా స్పందిస్తూ... ప్రత్యేక హోదా కోసం మోదీ కాలర్ పట్టుకుంటానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చాక బీజేపీకి సాగిలపడ్డారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, పోలవరం ప్రాజెక్టును కూడా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లతో అండగా ఉంటుందని, కానీ బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సభలో పాల్గొన్న పార్టీ మహిళా అధ్యక్షురాలు అమర్ జహాబేగ్ మాట్లాడుతూ, సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ఎలా మేలు చేస్తారని వ్యాఖ్యానించారు.

# వైకాపా హయాంలోని
# తప్పులను సరిదిద్దుతున్నాం

మొదటి పేజి తరువాయి



పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నామని, భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. " గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా? తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం. కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ.. కుంభకోణాలే. ముఠాలు వద్దు.. గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## స్వల్పంగా తగ్గిన భారత్ ఆయుధ దిగుమతులు..
# పెరిగిన పాకిస్థాన్ కొనుగోళ్లు

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆయుధాలను అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచింది. 2021-2025 మధ్య కాలంలో ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో భారత్ వాటా 8.3 శాతంగా ఉందని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తన తాజా నివేదికలో వెల్లడించింది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ 9.7 శాతం వాటాతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంది. సిప్రి విడుదల చేసిన 'ట్రెండ్స్ ఇన్ ఇంటర్నేషనల్ ఆర్మ్స్ ట్రాన్స్‌ఫర్స్-2025' నివేదిక ప్రకారం.. గత ఐదేళ్లతో (2016-20) పోలిస్తే 2021-25 మధ్యకాలంలో భారత్ ఆయుధ దిగుమతులు 4.0 శాతం తగ్గాయి. దేశీయంగా ఆయుధాలను డిజైన్ చేసి, తయారు చేసే సామర్థ్యం పెరగడమే ఇందుకు ఒక కారణంగా నివేదిక పేర్కొంది. అయితే, దేశీయ ఉత్పత్తిలో తరచూ జరుగుతున్న జాప్యం వల్ల విదేశీ సరఫరాదారులపై ఆధారపడటం కొనసాగుతోందని కూడా తెలిపింది. ఫ్రాన్స్ నుంచి 140 యుద్ధ విమానాలు, జర్మనీ నుంచి 6 జలాంతర్గాముల కొనుగోలుకు ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాలు ఇందుకు నిదర్శనమని వివరించింది. గత దశాబ్ద కాలంగా భారత్ తన ఆయుధాల కొనుగోళ్ల కోసం రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, పశ్చిమ దేశాల వైపు మొగ్గు చూపుతోంది. 2021-25 మధ్య కాలంలో భారత్‌కు రష్యా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుగా ఉన్నప్పటికీ, దాని వాటా 40 శాతానికి పడిపోయింది. గతంలో ఇది 70 శాతం వరకు ఉండేది. ఇదే సమయంలో ఫ్రాన్స్ (29 శాతం), ఇజ్రాయెల్ (15 శాతం) నుంచి భారత్ దిగుమతులు గణనీయంగా పెరిగాయి. చైనా, పాకిస్థాన్‌లతో ఉన్న ఉద్రిక్తతల కారణంగానే భారత్ తన ఆయుధ దిగుమతులను కొనసాగిస్తోందని సిప్రి నివేదిక విశ్లేషించింది. మరోవైపు, పాకిస్థాన్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా (4.2 శాతం వాటా) ఉంది. గత ఐదేళ్లతో పోలిస్తే పాకిస్థాన్ దిగుమతులు 66 శాతం పెరిగాయి. పాకిస్థాన్‌కు చైనా 80 శాతం ఆయుధాలను సరఫరా చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా 42 శాతం వాటాతో అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుగా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఫ్రాన్స్ (9.8 శాతం) రెండో స్థానంలో నిలవగా, రష్యా మూడో స్థానానికి పరిమితమైంది.

## దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు..
## టాప్-3 ఏపీ నుంచే!

ఢిల్లీ: దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం, వారి ఆర్థిక స్థితిగతులపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదల చేసిన నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) 14 మంది బిలియనీర్లు ఉండగా, వీరిలో అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలనూ ఏపీకి చెందిన ఎమ్మెల్యేలే కైవసం చేసుకోవడం గమనార్హం. వీరిలో టీడీపీకి చెందిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రూ.716 కోట్ల ఆస్తితో దేశంలోనే అత్యంత సంపన్న మహిళా ప్రజాప్రతినిధిగా మొదటి స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడీఆర్ 'విమెన్ పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ రిప్రజెంటేషన్ ఇన్ ఇండియా' పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేసింది. ఈ నివేదిక ప్రకారం రూ.716 కోట్ల ఆస్తితో ప్రశాంతి రెడ్డి మొదటి స్థానంలో ఉండగా, కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి రూ.388 కోట్ల ఆస్తితో రెండో స్థానంలో ఉన్నారు. ఇక, నెల్లిమర్ల నుంచి గెలిచిన జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి రూ.291 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ 14 మంది మహిళా బిలియనీర్ల మొత్తం ఆస్తి విలువ రూ.8,234 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది. ఈ నివేదిక చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న 4,666 మంది ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) మహిళలు కేవలం 464 మంది (10 శాతం) మాత్రమే ఉన్నారని తెలిపింది. లోక్‌సభలోని 543 మంది ఎంపీలలో 74 మంది మహిళలు ఉండగా, దేశంలోని 4,123 మంది ఎమ్మెల్యేలలో 390 మంది మహిళలున్నారు.

తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విషయంలోనూ ఏడీఆర్ ఆసక్తికరమైన పోలికను చూపింది. ఏపీలో ఉన్న 24 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి రూ.74 కోట్లుగా ఉండగా, తెలంగాణలోని 11 మంది మహిళా ప్రజాప్రతినిధుల సగటు ఆస్తి కేవలం రూ.14 కోట్లుగానే ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. మొత్తం మీద ఒకవైపు మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయాల్లో ఉన్న కొద్దిమంది మహిళల్లో కొందరు అత్యంత సంపన్నులుగా ఉండటం ఈ నివేదిక ద్వారా స్పష్టమైంది.

## ఏపీలో టెన్త్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్..
# ఇక పరీక్షా కేంద్రం వెతకడం ఈజీ!

అమరావతి: ఏపీలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ఒక కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. పరీక్షా కేంద్రాలను గుర్తించడంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఈ ఏడాది నుంచి హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తోంది. దీంతో పరీక్షా కేంద్రాలను సులభంగా గుర్తించేందుకు వీలు కలుగుతుంది. గతంలో ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లోని విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను వెతుక్కోవడానికి ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. స్మార్ట్‌ఫోన్‌తో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, పరీక్షా కేంద్రం చిరునామా, రూట్ మ్యాప్ వంటి వివరాలు కనిపిస్తాయి. దీనివల్ల విద్యార్థులు ఎలాంటి గందరగోళం లేకుండా సమయానికి కేంద్రానికి చేరుకోవచ్చు. ఈ కొత్త హాల్‌టికెట్‌పై విద్యార్థి ఫొటో, రోల్ నంబర్‌తో పాటు లీప్ యాప్, ప్రభుత్వ రాజముద్ర కూడా ఉన్నాయి. పరీక్షల సమయ పట్టికను కూడా స్పష్టంగా పొందుపరిచారు. ఇప్పటికే విడుదలైన ఈ హాల్‌టికెట్లను పాఠశాలల యాజమాన్యాలు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందిస్తాయి. ఇదిలా ఉంటే.. విద్యార్థులకు మరో సౌకర్యం కూడా కల్పించారు. పరీక్షల సమయంలో హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంది.

# ఇంకా ఏం కావాలో చెప్పండి
## ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది

హైదరాబాద్: హైదరాబాద్‌లోని చెరువులకు ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి పర్యాటక, ఆర్థిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న అంబర్‌పేటలోని బతుకమ్మకుంటను ఇటీవల అభివృద్ధి చేశామని, గతేడాది దసరాకు వేలమంది ఆడబిడ్డలు అక్కడ బతుకమ్మ ఆడిన సందర్భాన్ని గుర్తు చేశారు. పాతబస్తీ శివరాంపల్లి హసన్‌నగర్‌లో ఆక్రమణల చెరవీడి, సుందరీకరణ పనులు పూర్తి చేసుకున్న బమ్‌రుఖ్‌నుద్దౌలా చెరువును సీఎం ప్రారంభించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ.. "పాతబస్తీని మరింత అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో.. బెంగళూరు జాతీయ రహదారిపై పొడవైన పైవంతెనను పూర్తిచేశాం. నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుండటంతో మెట్రోరైలు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మీరాలం చెరువుపై రూ.300 కోట్లతో తీగల వంతెన నిర్మిస్తున్నాం. ఇంకా ఏం కావాలో చెప్పండి. ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది. మాకు కావాల్సిందల్లా మీ ఆశీర్వాదమే' అని పాతబస్తీ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'నగరంలో ఎక్కడ చూసినా చెత్త కనిపిస్తోంది. మీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌ను లండన్‌లోని థేమ్స్ నది సందర్శనకు, ఇతర ప్రజాప్రతినిధులను దక్షిణ కొరియా, సింగపూర్ నగరాలకు తీసుకెళ్లాం. అక్కడి నదులు, నగరాలు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయో తిలకించాం. అదే స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి జరగాలి. మూసీ ప్రక్షాళనకు కార్యకర్తలు, పార్టీ నేతలు సహకరించాలని ఎంఐఎం పార్టీ పిలుపునివ్వాలి. అభివృద్ధి జరిగితే నది పొడవునా నైట్ టూరిజం వృద్ధి చెందుతుంది. హిమాయత్‌సాగర్ నుంచి రామోజీ ఫిల్మ్‌సిటీ వరకు పర్యాటకం పెరుగుతుంది' అని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాతబస్తీలో అనేక అభివృద్ధి పనులు మొదలయ్యాయని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ రెహ్మత్ బేగ్, మైనారిటీ విద్యాసంస్థల సొసైటీ వైస్‌ఛైర్మన్, అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పాల్యం మండలం లో ప్రభుత్వ గురుకుల పాఠశాల, బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీలు చేసిన ఏపీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్ రెడ్డి.



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మార్చి 9.మహి న్యూస్, : చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాలెం మండలం లోని పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గదులను ఆయన సోమవారం పరిశీలించారు.అనంతరం మెనూ ఏవిధంగా అందిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అధినిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి అక్కడ ఉంటున్న బాలికను అన్ని సదుపాయాలు ఆహారం అన్ని బాగున్నాయా అని అడిగి తెలుసుకుని సిబ్బందికి సూచనలు చేశారు.విద్యార్థులకు రోజుకు 46: 60 పైసలు సాలడం లేదని దీనిపై పెంచే





విధంగా ప్రభుత్వానికి లేక రాసినట్లు తెలిపారు. వారానికి ఒక విద్యార్థికి ఈ డబ్బులు సాలడం లేదని, క్లిష్ట పరిస్థితులలో మూడు సంవత్సరాలుగా హాస్టల్లు ఇబ్బంది పడుతున్నారని దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.హాస్టల్లు, అంగనవాడీలు, మిడ్ డే మీల్స్, డీలర్ షాపులను తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు పెట్టే ఆహారంలో అవకతవకలు చేయకండి అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ పి. నాగేశ్వరరావు,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, పాఠశాల సిబ్బంది,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 22 ఏ తొలగింపు, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కు సంబంధించిన ఉత్తర్వులను దరఖాస్తుదార్లకు అందచేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్



కర్నూలు, మహి న్యూస్, మార్చి 9: సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో 22 ఏ తొలగింపు, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కు సంబంధించిన ఉత్తర్వులను జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ దరఖాస్తుదార్లకు అందచేశారు. పత్తికొండ డివిజన్ కు సంబంధించి దేవనకొండ మండలం పొట్లపాడు, తుగ్గలి మండల కేంద్రానికి సంబంధించిన ఏడు మందికి, కర్నూలు డివిజన్లో ఓర్వకల్ మండలం కేతవరం, కర్నూలు రూరల్ మండలానికి సంబంధించిన రుద్రవరం, పూడూరు గ్రామాలకు సంబంధించిన దరఖాస్తుదారులకు 22 ఏ తొలగింపు, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను జేసీ అందజేశారు.

# చిరుధాన్యాలతో తయారుచేసిన మిఠాయిలు

## నగరంలో మధు స్వీట్స్ అండ్ బేకరీ ప్రారంభోత్సవం.



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: కర్నూల్ నగరంలోని వెంకటరమణ కాలనీ రోడ్ నెంబర్ 5 నందు మధు స్వీట్స్ అండ్ బేకరీ నీ తన తల్లిదండ్రులైన రత్నమ్మ, దస్తగిరి ఆశీస్సులతో ఘనంగా ప్రారంభించారు.నిర్వాహకులు మధు కుటుంబ సభ్యులు మరియు మిత్రులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మధు స్వీట్స్ అండ్ బేకరీ నిర్వాహకులు మధు మిత్రుడు సూర్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మధు స్వీట్స్ నందు చిరుధాన్యాలతో తయారుచేసిన మిఠాయిలను అందరికీ అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయని తెలిపారు.చిరుధాన్యాలైన రాగులు,కొర్రలు, సజ్జలు ద్వారా తయారుచేసిన మిఠాయిలను అందరూ తినవచ్చు అన్నారు.బెల్లంతో న్యాచురల్ గా తయారుచేసిన చిక్కిలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా జాంగిర్, జిలేబి, బాదుషా, కాజా,లడ్డు199






రూపాయలకే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.కవ్వ పూరి, మిల్క్ మైసూర్ పాక్, మోతిచూరి లడ్డు, చిట్టి మైసూర్ పాక్,తదితర స్వీట్లు 299 రూపాయలకు లభిస్తాయని తెలిపారు. కర్నూల్ నగర ప్రజలు మధు స్వీట్స్ అండ్ బేకరీ ని సందర్శించి ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.బేకరీ ఐటమ్స్ కేకులు మరియు పిల్లలకు అవసరమైనటువంటి బిస్కెట్స్, చాక్లెట్స్ లభిస్తాయి అన్నారు.

# విశ్వాస్ అండ్ వీవీకే వెంచర్ రియల్ ఎస్టేట్ యజమాని మోసాలు




కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: బాధితులు తీసుకున్న ప్లాట్ల ను లేదా తిరిగి అమౌంట్ చెల్లించాలని కలెక్టరేట్ దగ్గర ధర్నాలో బాధితులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శివయ్య,శిరీష్,రమణ బాబు మాట్లాడుతూ డోన్ క్రిష్ణగిరి మండలం అమకతాడు గ్రామ పరిధిలో టోల్ ప్లాజా దగ్గర ఉన్న సర్వేనెంబర్ 275, 276,290, 291, 321/1,320,321, గల సర్వే నంబర్ లో విశ్వాస్ అండ్ వి వి ఏకే మరియు రాయలసీమ రతనాలసిమ టౌన్ షిప్ లో రైతులతో కొనుగోలు చేసి వెంచర్ వేయడం జరిగింది.ఓనర్లు విజయ్ కుమార్ చేసిన మోసం వలన అందరు నష్టపోయామన్నారు. నష్టపోయిన మేమంతా అందరూ కలసి ఒక తాటిపైకి వచ్చి వారి బాధలు తెలియజేస్తున్నారు.జిల్లా కలెక్టర్ కు మోసం చేసిన వారిపై ఫిర్యాదు చేశారు మోసం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వాళ్లు కోరారు. జిల్లా అధికారులు మా ప్లాట్లు మాకు ఇప్పించి మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వాళ్లు కోరారు.బాధితులు పేద కుటుంబం నుండి వచ్చి నేల కింత కట్టి స్కీం ద్వారా డబ్బులు వసూలు చేసుకుని మమ్మల్ని అందరినీ మోసం చేసిన వారిపై వెంటనే చర్య తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు అంతేకాకుండా వెంచర్ ఓనర్ విజయ్ కుమార్ హైదరాబాదులో కూడా మోసాలకు పాల్పడుతున్నారన్నారు.కావున ఆయన అవినీతిని అరికట్టి మాలాగా బాధితులు నష్టపోకుండా చూడగలరని కోరుచున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వి వి కె వెంచర్ బాధితులు రమణ, ముత్యాలమ్మ, ప్రమీలమ్మ, రాఘవేంద్ర కుమార్, పాండురంగ, గురునాథ్, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సచివాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ ద్వారా జిల్లా కలెక్టర్ కు అందిన ఫిర్యాదులలో కొన్నిటి వివరాలు



చిత్తూరు, మహి న్యూస్, మార్చి 9 : 1. చిత్తూరు మండలం మున్సిపాలిటీ నందు రాజీవ్ గాంధీ వీధి నందు జె.కె. పార్వతి నివాసం ఉంటుంది. తన భర్త జె.కె. కృష్ణన్ అనారోగ్యం కారణంగా (19-04-2014) తేది న మరణించినారు. నా భర్త చనిపోయినాక వితంతు పెన్షన్ ను మంజూరు చేసినారు. నాకు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరగా... కలెక్టర్ స్పందిస్తూ క్షేత్రస్థాయిలో సంబంధిత రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి బాధితురాలకు న్యాయం చేయవలసిందిగా ఆదేశించారు. 2. పూతలపట్టు మండలం పోటుగనము గ్రామమునందు నివసిస్తున్న కే వెంకటాద్రి నాకు పోటుగనము గ్రామ రెవెన్యూ లెక్కల ప్రకారం సర్వే నెంబరు 1134/3 గల 0.87 సెంట్లు భూమి కలదు. ఈ భూమి నాకు నా తండ్రి ఖ.నడిపన్న నుండి సంక్రమించినది. దీనికి సంబంధించిన పట్టా పుస్తకం(252) కూడా నా దగ్గర కలదు. నేను నా



కుటుంబమును పోషించుటకు కూలి పని నిమిత్తం పక్క గ్రామంలో పని చేసుకుని అక్కడే నివసిస్తున్నాను. నేను లేని సమయంలో అదే గ్రామంలో ఉన్న లేట్ మహాదేవ నాయుడు కుమారుడు దినేష్ అనే వ్యక్తి నా భూమిని ఆక్రమించుకొని మామిడి చెట్లను నాటి ఉన్నారని, నా భూమిని నాకు ఇప్పించవలసిందిగా కలెక్టర్ గారిని కోరగా ... పూతలపట్టు ఎమ్మార్వో గారిని సర్వేర్ బృందం సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. 3. జీడీ నెల్లూరు మండలం పెద్ద కాలువ సచివాలయం పరిధిలో గల ఎన్టీఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు మేము నివసిస్తున్న పది మీటర్ల దగ్గరలో బస్ స్టాప్ నందు మెయిన్ సెంటర్ ఉన్నది అక్కడ బార్ షాపు ఓపెన్ చేసి ఉన్నారు. బార్ షాపు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ఓపెన్ చేసి ఉన్నారు. కొంతమంది ప్రజలు తాగి బస్ స్టాప్ నందు ఉండి గొడవలు చేస్తున్నారు. దీని వలన అక్కడ చిన్న పిల్లలు,మహిళలకు మరియు ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నదని జిల్లా కలెక్టర్ గారిని కోరగా...

**పోలీస్ శాఖను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.**

4. జీడీ నెల్లూరు మండలం ముకల్తూరు గ్రామంలో నివసిస్తున్న తంగవేల్(81) నేను వికలాంగులాగుడిని.నేను నడవలేక పోతున్నాను ఎక్కడికి పోవాలన్నా చాలా ఇబ్బందిగా ఉన్నది కావున వికలాంగులకు అందజేసే బ్యాటరీ సైకిల్ను మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ గారిని కోరగా, కలెక్టర్ గారు సంబంధిత డీఆర్డీఏ, విభిన్న ప్రతిభావంతుల అధికారాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగినది. 5. చిత్తూరు జిల్లా మా పాక్షి గ్రామం నందు +.కప్పాన్ 13వ డివిజన్ గల 7వ క్లస్టర్ నందు 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. వీరికి సర్వేనెంబర్ 216 లో 78వ ఫ్లాటు మంజూరు చేయడం జరిగినది. కానీ ఇతనిని ముందు ఫ్లాటు నెం 88 గల సుధాకర్ మరియు పక్క ప్లాటు నెం 80 గల అన్నాదొరై వాళ్లు గత ఎనిమిది సంవత్సరాలుగా ఇల్లు కట్టుకోనియకుండా ఇబ్బంది పేడుతున్నారని దీనితో పాటు వీరికి వీధి సమస్యను లేవనెత్తి చాలా ఇబ్బంది పెడుతున్నారని జిల్లా కలెక్టర్ ని కోరగా, ... తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగినది.

# అపోలో సహకారంతో పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం

## జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆధునిక ట్రామా కేర్, ఎమర్జెన్సీ విభాగాల ప్రారంభం




చిత్తూరు, మహి న్యూస్, మార్చి 9: చిత్తూరులోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ట్రామా కేర్ సెంటర్ మరియు ఆధునికీకరించిన ఎమర్జెన్సీ విభాగాన్ని సోమవారం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి ప్రారంభించారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు తక్షణ అత్యవసర వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రంలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లా ప్రధాన ఆసుపత్రిని అపోలో సంస్థ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సుమారు రూ.2.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్, సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రోగి ఆసుపత్రిలో చేరిన నాటి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు అన్ని వైద్య సేవలను మెరుగుపరిచే చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. పేదలకు ఎటువంటి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. అవసరమైన సందర్భాల్లో చెన్నై, బెంగళూరు నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా చికిత్సలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన బాధితులకు తక్షణమే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ ట్రామా కేర్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలోనే ఆధునిక సదుపాయాలతో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ విభాగంలో 60 పడకలను అత్యవసర వైద్య సేవల కోసం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ట్రామా కేర్ సెంటర్లో అత్యాధునిక వెంటిలేటర్లు, హీమోడైనమిక్ మానిటరింగ్ సిస్టమ్స్, డిజిటల్ ఎక్స్రే, పాయింట్ ఆఫ్ కేర్ టెస్టింగ్ (పీఓసీటీ) వంటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఎమర్జెన్సీ విభాగంలోనే ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశారు. రోగుల పరిస్థితిని బట్టి రెడ్, యెల్లో, గ్రీన్ జోన్లుగా విభజించి తక్షణ చికిత్స అందించే విధంగా ఎమర్జెన్సీ విభాగాన్ని రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పుతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చూడ చైర్మన్ కటారి హేమలత, చిత్తూరు నగర మేయర్ అముద , మాజీ ఎమ్మెల్సీ రాజనరసింహులు (దొరబాబు) అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె అగస్టీన్, యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి., ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్స్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో వైద్యులు, అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి

## రెవెన్యూ క్లినిక్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

కర్నూలు, మహి న్యూస్, మార్చి 09:- ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను ఖచ్చితంగా తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, హౌసింగ్, రెవెన్యూ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్డీఓ లు, తహసిల్దార్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. ముఖ్యంగా మిడ్ డే మిల్స్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, రుచి ఏ విధంగా ఉందనే విషయాలను తనిఖీ చేయాలన్నారు. హౌసింగ్ అంశంలో కూడా ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ హౌసింగ్ పిడి ని ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి ఆప్షన్--3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో 2 వేల 522 ఇళ్లలో నిర్మాణ లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1521 ఇళ్ల నిర్మాణాల లోపాలను సరిచేయడం జరిగిందని, మిగిలిన 1001 వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉగాది నాటికి పూర్తి చేయాల్సిన ఇళ్ల నిర్మాణాలలో భాగంగా గత వారంతో పోలిస్తే ఆదోని రూరల్, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హాలహర్వి మరియు కర్నూలు మండలాల్లో ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేకపోవడంపై జాయింట్ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారులను స్వయంగా కలిసి మాట్లాడితేనే ఫలితాలు వస్తాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. =ా స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ క్లినిక్ కి సంబంధించి పరిష్కరించాల్సిన సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా వర్గీకరణ మార్పు , నిషేధిత జాబితా అంశాలు ఇంకా పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇనామ్ భూములకు సంబంధించిన వాటివి కూడా ఇంకా పెండింగ్లో ఉన్నాయన్నారు. మ్యుటేషన్ కి సంబంధించి వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. సుమోటో వెరిఫికేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పంపించాలని తహసిల్దార్ లను ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. అదే విధంగా క్లెయిమ్స్, డెమోగ్రాఫిక్ కరెక్షన్ కి సంబంధించిన వాటిని త్వరితగతిన డిస్పోస్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, డి ఈ ఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి




కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ లోని జిల్లా పరిషత్ ఎంపీపీ హాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి. బి. గిడ్డయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సునుద్దేశించి ప్రముఖ ఆర్థిక సామాజిక విశ్లేషకులు డి. పాపారావు,ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర నాయకులు, కేల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బుడిగే జమిందార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థపతనంలో పడిపోయిందని దానిని అధిగమించడానికి అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనేక దేశాలపై టారిఫ్లు విధిస్తూ ప్రపంచ పోలీసుల వ్యవహరిస్తున్నాడని, ఒక సార్వభౌమ దేశమైనటువంటి వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోను అతని భార్యను ఆ దేశం పై దాడి చేసి అమెరికాలో బందీ చేశాడని, ప్రపంచ సమరం నిలవల్లో 13 శాతం ఆయిల్ నిల్వలు ఉన్నటువంటి ఇరాను అత్యధిక నిలువ ఆయిల్ నిలువలు ఉన్నటువంటి వెనిజులలో అమెరికా అధిపతి నిలుపుకోవడానికి అలాగే నేడు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు ఖమేని అతని కుటుంబాన్ని చంపించి ప్రపంచ పోలీసుల వివరించేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఖమేని మరణంతో ఇరాన్ పగ తీర్చుకోవడానికి అమెరికా దేశాలైన కువైట్, ఇరాక్ దేశాల లోని అమెరికా సైనిక శిబిరాలపై దాడులు నిర్వహించి యుద్ధం జటిలం చేస్తున్నది. ఇది కొనసాగితే అమెరికా నాటో దేశాలు ఒకపక్క ఇరాన్, రష్యా, చైనా, ఉత్తరకొరియా, వియత్నం మరోపక్క మూడో ప్రపంచ యుద్ధం వచ్చేటువంటి పరిస్థితులు కల్పిస్తున్నాయి. ప్రపంచంలో యుద్ధం వల్ల అనేకమైనటువంటి సమస్యలు ఉత్పన్నమైతాయని ముఖ్యంగా అమాయకులైనటువంటి ప్రజలు పిల్లలు చనిపోతున్నారని యుద్ధాన్ని నివారించి, ప్రపంచ శాంతిని కాపాడాలని వారన్నారు. అలాగే భారతదేశం పైన కూడా 18 శాతం సుంకాలు విదిస్తున్నటువంటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆగడాలకు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల ఒగ్గుతున్నారని ఇరాన్ దేశ అధ్యక్షుడు ఖమేని అతని కుటుంబం మృతి చెందిన వెంటనే సంతాప తెలియజేయడం ఎంతో విచారకరమని భారతదేశానికి వచ్చినటువంటి ఇరాన్ నావలపై అమెరికా దాడులు చేసినప్పటికీ ఏమి పట్టించుకోలేదని ఇప్పటికీ భారతదేశానికి రష్యా నుండి చమురు దిగుమతి చేసుకోవడానికి నెల రోజులు నేనే పర్మిషన్ ఇచ్చానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పడం ఎంతో గర్హనీయమని వారన్నారు. ఇరాన్.. ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం అనుయుద్ధంగా మారితే ప్రపంచం అంతమవుతుందని, మానవాళి మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని, యుద్ధాలు నివారించేందుకు ప్రపంచ శాంతిని కాపాడేందుకు కృషి చేయాలని వారు హితవు పలికారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం,తెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్, ప్రజాస్వామ్య హక్కుల ఐక్యవేదిక జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి,రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న జనవిజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డి హాజరై ప్రసంగించారు.



# ఎస్పీ ఆధ్వర్యంలో భద్రతాబలగాల ఫ్లాగ్ మార్చ్





యానాం, మహి న్యూస్, మార్చి 9. పుదుచ్చేరి అసెంబ్లీ- 2028 ఎన్నికల నేపథ్యంలో డిజిపి ఆదేశాల మేరకు యానాం శాసనసభానియోజకవర్గంలో శాంతిభద్రతలు పరిరక్షణ, ఓటర్ల నిష్పాక్షిక ఓటుహక్కు వినియోగం తదితర లక్ష్యాలతో సోమవారం రాత్రి పుదుచ్చేరి నుంచి వచ్చిన ట్రైనీ ఎస్పీ కోయ చిట్టిరాజు ఐపీఎస్, ఎస్పీ. వరదరాజన్ ఆధ్వర్యంలో పారామిలటరీ దళాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాతబస్టాండ్, కె జంక్షన్, విష్ణాలంయ వీధి, ఆర్ఎఒ ఆఫీసువీధి, చింతావారివీధి, డాక్టర్ వై ఎస్ఆర్ ఇండోర్ స్టేడియం రహదారి, పిల్లారాయవీధి తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముకసుందరం, ఎస్సై పులిత్ రాజ్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వివాహిత మహిళ ఆత్మాహత్యాయత్నం..

## - రక్షించిన స్థానికులు




యానాం, మహి న్యూస్, మార్చి 9.: యానాం-ఎదుర్లంక బాలయోగివారధి పై నుంచి గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డ వివాహితిని స్థానికులు రక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం ఉదయం ద్రాక్షారామకు చెందిన 18 ఏళ్ల పెట్టా సత్యలక్ష్మీ అనే వివాహిత మహిళ బాలయోగి వారధి వద్దకు చేరుకుందని ఈ నేపథ్యంలో ఆమె అందరూ చూస్తుండగానే గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిందన్నారు. స్థానికులు గమనించి గోదావరిలో వేటాడే మత్స్యకారులుకు తెలపగా వారు హుటాహుటిన నావలపై వెళ్లి గోదావరి ఉద్ధృతికి కొట్టుకుపోతున్న ఆమెను రక్షించి ఒడ్డుకుచేర్చారు. అనంతరం ప్రాథమిక చికిత్స అందించి యానాం జిజిహెచ్కు తరలించగా అక్కడనుంచి ఆమెను మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్సై పునీత్ రాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రత్నప్రభ విద్యాసేవలు ప్రశంసనీయం



యానాం, మహి న్యూస్, మార్చి 9.: యానాం శ్రీటంటుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్గా విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగవిరమణ చేస్తున్న పుదుచ్చేరి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఉత్తమ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ గాలిదేవర రత్నప్రభ విద్యాసేవలు ప్రసంశనీయమైనవని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ పేర్కొన్నారు. సోమవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఏర్పాటుచేసిన ఉద్యోగవిరమణ సత్కారసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ విద్యాసేవలు అందించడం ద్వారా అధ్యాపకులును విద్యార్థులు చిరకాలం గుర్తించుకుంటారన్నారు. తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత యానాం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం రత్నప్రభ పలువురు దుస్సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు



# వినియోగదారులకు నాణ్యమైన పాలను సరఫరా చేయాలి

## తాళ్ళరేవులో శ్రీ వీరభద్ర రైతు పాలకేంద్రం ప్రారంభం



తాళ్ళరేవు,మహి న్యూస్ మార్చి 09: పాలకేంద్రం ద్వారా ప్రజలకు నాణ్యమైన పాలను సరఫరా చేయాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు కోరారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం తాళ్ళరేవు సంతపేట సెంటర్ లో పాత కోరంగి గ్రామానికి చెందిన అడబాల వీరబాబు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వీరబద్ర రైతు పాలు దుకాణాన్ని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, టేకుమూడి లక్ష్మణరావు, దూళిపూడి వెంకటరమణ, కొప్పిశెట్టి చంటి, కొత్తూరు కాశి ఈశ్వరుడు, అడబాల రత్న ప్రసాద్, వేగేసిన రమేష్ రాజు, జవ్వాది తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ కృష్ణకుమారికి ఉత్తమ సేవా పురస్కారం



తాళ్ళరేవు,మహి న్యూస్,మార్చి 09: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాడిమొగ అంగన్వాడి టీచర్ పినపోతు కృష్ణకుమారి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. కాకినాడలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న కృష్ణ కుమారిని పలువురు అభినందించారు.

# రూ. 97 లక్షల వ్యయంతో

## పలు డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్యే దాట్ల శంకుస్థాపనలు



తాళ్లరేవు,మహి న్యూస్ మార్చి 09: మండల పరిధిలోని కోరంగి పంచాయతీ సీతారామపురం గ్రామంలో దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యలకు మోక్షం కలగనుంది. గ్రామంలో రూ.97 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు డ్రైనేజీ నిర్మాణాలకు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఆక్వా వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీలతో ప్రజలు వ్యాపారులు అనేక అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలలో పూడికలను తొలగించి కొత్త డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సుబ్బరాజు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సిసి రహదారులు డ్రైనేజీల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తాళ్ళరేవు బైపాస్ జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వచ్చే ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టేకుమూడీ లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దూళిపూడి వెంకటరమణ, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, నాయకులు పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, కొత్తూరు కాశి ఈశ్వరుడు, కొప్పిశెట్టి చంటి, చంద్రాల అబ్బు, బందారు దొరబాబు హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో విద్యార్థులకు ఉచితంగా 9 వేల సైకిళ్లు పంపిణీ

## 8 పాఠశాలల్లో రక్షిత తాగునీటి ప్లాంట్లు త్వరలో ఏర్పాటు




అద్దంకి, మహి న్యూస్, మార్చి 9 : అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 9 వేల సైకిళ్లను దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం బొమ్మనంపాడు, శంకరప్పాడు, ధర్మవరం ఉన్నత పాఠశాలలకు చెందిన మొత్తం 364 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి సోమవారం నాడు సైకిళ్లను అందజేశారు. బొమ్మనంపాడులో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ సైడ్ కాలువలను మంత్రి ప్రారంభించారు. రూ.35 లక్షలతో బొమ్మనంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటింటికీ రక్షిత తాగునీటి పథకాన్ని ప్రజలకు అంకితం చేశారు. ధర్మవరంలో రూ.30 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజ్ కాలువలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. బొమ్మనంపాడులో విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.... త్వరలోనే రూ.6 కోట్లతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు, తారురోడ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో పదో తరగతి విద్యార్థులు అందరికీ సైకిళ్లను అందిస్తామన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి అందరికీ మంచి పేరు తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. అద్దంకిలో జరుగుతున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకున్న ఒంగోలుకు చెందిన దాతలు ఇచ్చిన రూ.12 లక్షలతో ముందుగా 8 పాఠశాలల్లో రక్షిత తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దాతలు సహకరిస్తే ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాజకీయాలకు తావు లేకుండా పాఠశాలల్లో చదువుకునే వాతావరణం ఉండాలన్నదే మంత్రి నారా లోకేష్ ఉద్దేశమని మంత్రి గొట్టిపాటి వివరించారు. అందుకు అనుగుణంగానే విద్యార్థులకు ఎటువంటి గుర్తులూ లేని పుస్తకాలు, బుక్స్, యూనిఫాంలు సకాలంలో ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పాఠశాలల్లో 16,300 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే ఏప్రిల్ నెలాఖరు లోపు అద్దంకిలో మిగిలిన ఉన్నత పాఠశాలల విద్యార్థులు అందరికీ అవసరమైన రెండు వేలకు పైగా సైకిళ్లను అందిస్తామన్నారు. మంచి పనులు చేస్తుంటే ప్రజలూ సహకరిస్తారన్న మంత్రి గొట్టిపాటి., విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందించడంలో NREDCAP, SEIL Energy India Limited, Assist NGO వంటి ఎన్నో సంస్థలు, ఎందరో దాతలు చేయూత అందించారన్నారు.




### పీఎం సూర్యఘర్ తో 25 ఏళ్లు కరెంట్ బిల్లు ఆదా....

పీఎం సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. ఒక్కొక్కరికీ రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ద్వారా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చన్నారు. వెనుకబడిన వర్గాలకు మరో రూ.20 వేలు అదనపు సబ్సిడీ ఉంటుందని, ఎస్సీ, ఎస్టీలకు అయితే ప్రభుత్వమే పూర్తి ఉచితం సోలార్ పథకం అమలు చేస్తుందన్నారు. సోలార్ విద్యుత్ వ్యవస్థ ద్వారా మనం వినియోగించుకునే విద్యుత్ ను మనమే తయారు చేసుకోవచ్చని వివరించారు. ఒక్కసారి ఇంటికి సోలార్ ప్యానల్స్ బిగిస్తే 25 సంవత్సరాల వరకు కరెంట్ బిల్లును ఆదా చేయవచ్చని పేర్కొన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాలుట్ల గ్రామంలో విద్యుత్ లైన్లు వేయలేని ప్రాంతంలో 611 గిరిజన కుటుంబాలకు సోలార్ ప్యానెల్స్, బ్యాటరీ స్టోరేజ్ ద్వారా ఉచితంగానే విద్యుత్ అందించామన్నారు. సోలార్ విద్యుత్ వ్యవస్థతో అందరికీ లాభదాయకమని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, పలువురు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల ఆశలు హైకోర్టు తీర్పు పైనే..!

- అక్రిడేషన్ విధానంపై కీలక విచారణ నేడు..!
- అక్రిడేషన్ విధానంపై హైకోర్టులో భారీ పోరాటం
- చిన్న పత్రికల తరపున ఎన్ఎఆర్ఏ రిట్ పిటిషన్
- పార్టీ-ఇన్-పర్సన్గా జర్నలిస్టే న్యాయపోరాటం
- గ్రామీణ జర్నలిస్టుల భవిష్యత్తు తేల్చనున్న కేసు..!



అమరావతి మహి న్యూస్ మార్చి 09 రాష్ట్రంలో అమలు చేస్తున్న మీడియా అక్రిడేషన్ విధానం చిన్న సర్క్యులేషన్ పత్రికలకు అన్యాయం చేస్తోందని ఆరోపిస్తూ ఈ విధానాన్ని సవాల్ చేస్తూ నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్పై నేడు (మంగళవారం) ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తొలి విచారణ జరగనుంది. ఈ కేసు ఫలితం రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వందలాది చిన్న పత్రికలు, గ్రామీణ జర్నలిస్టుల భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశముందని మీడియా వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుపై నేడు జరగనున్న మొదటి విచారణపై రాష్ట్రవ్యాప్తంగా మీడియా వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.. ప్రస్తుతం చిన్న పత్రికల ఆశలు మొత్తం హైకోర్టు తీర్పుపైనే నిలిచాయి. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ తరపున దాఖలైన ఈ రిట్ పిటిషన్లో, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అక్రిడేషన్ విధానం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారు. ముఖ్యంగా +.ూ. వీం. చీశీ.84 (19-08-2025) ద్వారా మీడియా అక్రిడేషన్ను ×ధూ= ఎంపానెల్మెంట్తో అనుసంధానం చేయడం చట్టవిరుద్ధమని పిటిషన్లో పేర్కొన్నారు. అక్రిడేషన్ -- వృత్తిపరమైన గుర్తింపు - ఎంపానెల్మెంట్ -- ప్రభుత్వ ప్రకటనల పరిపాలనా ప్రక్రియ

పిటిషనర్ వాదన ప్రకారం, అక్రిడేషన్ అనేది జర్నలిస్టు వృత్తికి సంబంధించిన అధికారిక గుర్తింపు. ఇది మీడియా ప్రతినిధి ప్రొఫెషనల్ గుర్తింపును నిర్ధారించే ప్రక్రియ. ఇంకోవైపు ఎంపానెల్మెంట్ అనేది ప్రభుత్వ ప్రకటనల పంపిణీకి సంబంధించిన పరిపాలనా విధానం మాత్రమే. ఈ రెండు పూర్తిగా భిన్నమైన అంశాలను ఒకటిగా కలిపివేయడం "జశీశ్రీశీబతీఖఎశ్రీవ జుఇవతీఎఱంవ శీట ాశీషవతీ" కు ఉదాహరణగా పిటిషన్లో పేర్కొన్నారు.

### చిన్న పత్రికలపై పూర్తిస్థాయి బహిష్కరణ

పిటిషన్లో తెలిపిన వివరాల ప్రకారం, కొత్త వెబ్ పోర్టల్లో ×ధూ= ఎంపానెల్మెంట్ లేని చిన్న సర్క్యులేషన్ పత్రికలకు రాష్ట్రస్థాయి అక్రిడేషన్కు అప్లై చేసే అవకాశమే లేకుండా చేశారు. పోర్టల్లో "చీశీ జుశ్రీఅస్త్రఅఎశ్రీవ" అని చూపిస్తూ, జిల్లాస్థాయి అక్రిడేషన్కే పరిమితం చేయడం వల్ల 600కి పైగా చిన్న పత్రికలు వ్యవస్థ వెలుపలికి వెళ్లిపోయాయని పిటిషనర్ ఆరోపించారు.


సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘన

గతంలో చెల్లుబాటు అయ్యే అక్రిడేషన్ కలిగిన పత్రికలను కూడా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, వినే అవకాశం ఇవ్వకుండా అకస్మాత్తుగా వెబ్ పోర్టల్ నుండి తొలగించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పిటిషన్లో పేర్కొన్నారు. అదేవిధంగా ఇది =వ్తీశీంజూవష్ఱజవ జఱజఱశ్రీ జశీఅంవనబవఅషవం విధించినట్లేనని కూడా వాదించారు.

### మౌలిక హక్కుల ఉల్లంఘన

ప్రభుత్వ చర్యల వల్ల యాదృచ్ఛికత మరియు వివక్ష, పత్రికా స్వేచ్ఛపై ఎష్ట్రఅశ్రీశ్రీఱఅస్త్ర వటటవష్, వృత్తి నిర్వహణ హక్కుపై ఆంక్షలు, జీవనోపాధి మరియు గౌరవ హక్కుల ఉల్లంఘన జరిగాయని పిటిషనర్ పేర్కొన్నారు.




### అక్రమంగా ఏర్పాటు చేసిన అక్రిడేషన్ కమిటీలు

రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో ఏర్పాటు చేసిన మీడియా అక్రిడేషన్ కమిటీలను కూడా పిటిషన్లో తీవ్రంగా తప్పుబట్టారు. పబ్లిక్ నోటిఫికేషన్ లేకుండా, అర్హత ప్రమాణాలు ప్రకటించకుండా, జర్నలిస్టుల కోసం నిరంతరం పాటుపడే ప్రధాన జర్నలిస్టు సంఘాలను పక్కనపెట్టి కొంతమంది అనుకూల సంఘాలను మాత్రమే ఎంపిక చేయడం పారదర్శకత లేని ప్రక్రియ అని ఆరోపించారు. ఇది "చీవఎశీ యబఎవఇ ఱఅ ఝబఖ ంబఖ" అనే సహజ న్యాయ సూత్రానికి విరుద్ధమని కూడా పేర్కొన్నారు.

### జిల్లా కార్డుల నిలిపివేతపై కూడా సవాల్

పిటిషన్లో మరో ముఖ్యమైన అంశాన్ని కూడా ప్రస్తావించారు. గతంలో రాష్ట్రంలో పనిచేస్తున్న పత్రికలకు ఒకే పబ్లికేషన్ సెంటర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సర్క్యులేషన్ ఉండే పత్రికలకు ప్రతి జిల్లాకు 2 అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధానం అమల్లో ఉండేది. ఈ విధానం ద్వారా ఒకే పబ్లికేషన్ సెంటర్ నుంచి వెలువడుతున్న పత్రికకు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న ప్రతినిధులకు సంబంధిత జిల్లా అధికారుల ద్వారా జిల్లా కేటాయింపు కార్డులు జారీ చేయబడేవి. అయితే ఇటీవల ప్రభుత్వం ఈ విధానాన్ని అకస్మాత్తుగా నిలిపివేసినట్లు పిటిషనర్ పేర్కొన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సర్క్యులేషన్ కలిగిన అనేక పత్రికల జిల్లా ప్రతినిధులు అక్రిడేషన్ ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో అమల్లో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ, ఒకే పబ్లికేషన్ సెంటర్ నుంచి వెలువడుతున్న పత్రికలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లాకు రెండు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టును పిటిషన్లో కోరారు. ఈ అంశంపై కూడా హైకోర్టులో విచారణ జరగనుండటంతో, ఇది రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న పత్రికల ప్రతినిధులకు కీలకంగా మారిందని మీడియా వర్గాలు భావిస్తున్నాయి.

### హైకోర్టును కోరిన ప్రధాన అంశాలు

ఈ రిట్ పిటిషన్లో హైకోర్టును క్రింది అంశాలపై ఆదేశాలు ఇవ్వాలని కోరారు: +.ూ. వీం. చీశీ.84 (19-08-2025) ను రద్దు చేయాలి, ఎంపానెల్మెంట్ లేకున్నా రాష్ట్రస్థాయి అక్రిడేషన్కు అప్లై చేసే అవకాశం కల్పించాలి, గతంలో రద్దు చేసిన అక్రిడేషన్లను పునరుద్ధరించాలి, రాష్ట్ర మరియు జిల్లా అక్రిడేషన్ కమిటీలను రద్దు చేయాలి, పారదర్శక విధానంతో కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలి, పబ్లికేషన్ సెంటర్ తో సంబంధం లేకుండా ప్రతి జిల్లాకు 2 అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.

### మధ్యంతర ఉపశమనం కోసం విజ్ఞప్తి

కేసు తుది విచారణ పూర్తయ్యే వరకు అక్రిడేషన్ నిరాకరణ లేదా రద్దుపై స్టే ఇవ్వాలని, ప్రభావిత జర్నలిస్టులకు తాత్కాలిక అక్రిడేషన్ పాస్లు ఇవ్వాలని పిటిషనర్ హైకోర్టును కోరారు.

### ప్రత్యేకత - జర్నలిస్టే పార్టీ-ఇన్--పర్సన్గా వాదన

ఈ కేసులో అత్యంత విశేషమైన అంశం ఏమిటంటే, ఎటువంటి అడ్వకేట్ సహాయం లేకుండా ఒక జర్నలిస్టే పార్టీ--ఇన్--పర్సన్గా హైకోర్టు ముందు వాదించడం. చిన్న సర్క్యులేషన్ పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అధ్యయనం చేసి కోర్టు దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల హక్కుల పోరాటంలో ఒక ముఖ్యమైన అడుగుగా మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### మొదటి విచారణపై మీడియా వర్గాల్లో ఉత్కంఠ

నేడు జరగనున్న మొదటి విచారణపై రాష్ట్రవ్యాప్తంగా చిన్న సర్క్యులేషన్ పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చే ప్రారంభ దిశానిర్దేశాలు, మధ్యంతర ఉత్తర్వులు చిన్న పత్రికల భవిష్యత్తును నిర్ణయించే కీలక అంశంగా మారనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చిన్న పత్రికల ఆశలు ప్రస్తుతం హైకోర్టు తీర్పుపైనే నిలిచాయి.

# శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి నెయ్యి నిల్వలకు కొరత లేదు



## అసత్య ప్రచారాలను నమ్మవద్దు భక్తులకు టిటిడి విజ్ఞప్తి

తిరుమల ,మహి న్యూస్, మార్చి 9: శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి నిల్వలు టిటిడి వద్ద సమృద్ధిగా ఉన్నాయని టిటిడి స్పష్టం చేసింది. ఇటీవల కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో టిటిడి వద్ద నెయ్యి నిల్వలు లేవని, లడ్డూ ప్రసాదాల తయారీలో అంతరాయం ఏర్పడుతోందని అసత్య ప్రచారం చేయడం సరికాదని తెలియజేస్తున్నాం . శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి సరఫరా మూడంచెల కొనుగోలు విధానం ద్వారా జరుగుతోంది. ఒకే సంస్థపై ఆధారపడకుండా మూడు వేర్వేరు సంస్థల ద్వారా నెయ్యి సరఫరా జరుగుతున్నందున ఎలాంటి అనుకోని పరిస్థితులు తలెత్తినా సరఫరాలో అంతరాయం కలగకుండా టిటిడి ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఇందాపూర్ డైరీ నుండి తిరుమలకు వస్తున్న నెయ్యి ట్యాంకర్ ఇటీవల కడప జిల్లా కొండాపూర్ సమీపంలో ప్రమాదానికి గురైన విషయం నిజమే. అయితే ఒక సంస్థకు చెందిన ట్యాంకర్ ప్రమాదానికి గురైనంత మాత్రాన నెయ్యి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగలేదని టిటిడి స్పష్టం చేసింది. మిగిలిన రెండు సంస్థల నుండి నెయ్యి సరఫరా యథావిధిగా కొనసాగుతోంది. ప్రస్తుతం భక్తులకు పంపిణీ చేయడానికి సుమారు 7 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపింది. అందువల్ల లడ్డూ ప్రసాదాల తయారీ మరియు పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని వెల్లడించింది. అదేవిధంగా వేసవి కాలంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు టిటిడి పేర్కొంది. లడ్డూ తయారీకి సంబంధించిన పోటు విభాగంలో యంత్రాల నిర్వహణ, కన్వేయర్ బెల్ట్‌లు వంటి పరికరాల మరమ్మత్తులు సంబంధిత సంస్థల ద్వారా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపింది. వాస్తవాలు ఇలా ఉండగా టిటిడి వద్ద నెయ్యి నిల్వలు లేవని, శ్రీవారి కైంకర్యాలకు మరియు లడ్డూ ప్రసాదాల తయారీకి ఆటంకం కలుగుతోందని అసత్య ప్రచారం చేయడం బాధాకరం. ఇటువంటి తప్పుదోవ పట్టించే ప్రచారాలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉన్నందున ప్రజలు, భక్తులు వాటిని నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తోంది. శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లడ్డూ ప్రసాదాల తయారీ మరియు పంపిణీ పూర్తిస్థాయిలో కొనసాగుతోందని టిటిడి మరోసారి స్పష్టం చేసింది.

# హెచ్‌పివి టీకా బ్యానర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




తిరుపతి(కలెక్టరేట్), మహి న్యూస్, మార్చి 9:: గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెచ్‌పివి వ్యాక్సిన్ అవగాహన బ్యానర్‌ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా, 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఈ టీకాను అందించనున్నారు.

### క్యాన్సర్ నివారణకు కీలక అడుగు

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తిరుపతి పరిధిలో ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. బాలికల్లో భవిష్యత్తులో గర్భాశయ ముఖ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ హెచ్‌పివి టీకా అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని, అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని యంత్రాంగం పిలుపునిచ్చింది.

### పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శాంత కుమారి పాల్గొన్నారు. వీరితో పాటు డాక్టర్ మధు, డిపిహెచ్‌ఎన్‌ఓ జి. మంజుల, ఎం. శివరాజు, ఎన్. లలిత, దేవానందం మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది ఈ ఆవిష్కరణలో భాగస్వాములయ్యారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తిరుచానూరు, మహి న్యూస్, మార్చి 9 : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో ధ్వజస్తంభానికి ముక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం తర్వాత వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాలను,చిత్రపటాన్ని బహూకరించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, లోక కళ్యాణం జరగాలని , తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న తిరుచానూరు క్షేత్ర సందర్శనం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరిండెండెంట్ సురేష్, బాబు, ఏ వీ ఎస్ ఓ రాధాకృష్ణమూర్తి , కాంగ్రెస్ తిరుపతి అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# చిత్తూరు జిల్లా సచివాలయంలో జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం




చిత్తూరు, మహి న్యూస్, మార్చి 9 : చిత్తూరు జిల్లా సచివాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ (డీడీఆర్సీ) సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. అలాగే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళీ మోహన్, డీఆర్ఓ మోహన్ కుమార్, మేయర్ అమ్ముద, చూడ చైర్మన్ కటారి హేమలత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో ఎస్వీయూలో ఘనంగా 'పంచ పరివర్తన' బహుమతుల ప్రధానోత్సవం



తిరుపతి,మహి న్యూస్,మార్చి 9 తిరుపతి - రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్వీ యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రో. వి. పద్మావతి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యతో పాటు మంచి సంస్కృతి, ఆలోచనలు మరియు ప్రవర్తన చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అనాది కాలం నుండి భారతీయ సమాజం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతోందని ఆమె వివరించారు.

### విద్యార్థుల ఆలోచనా దృక్పథమే దేశ భవిష్యత్తు

ముఖ్య వక్తగా విచ్చేసిన ఎస్వీ యూనివర్సిటీ తెలుగు రిటైర్డ్ ప్రో. గర్లపాటి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఏ దేశ భవిష్యత్తైనా ఆ



దేశ విద్యార్థుల ఆలోచనా దృక్పథంపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల వేళ కుటుంబ ప్రబోధనం, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వినియోగం, సామాజిక సమరసత మరియు పౌర కర్తవ్యాల వంటి ఐదు అంశాలపై విద్యార్థులలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. నేటి యువతను మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా వ్యసనం మరియు ఒత్తిడి నుండి విముక్తం చేసేందుకు పంచ పరివర్తన అధ్యయనం ఎంతో దోహదపడుతుందని వివరించారు.

### విజేతలకు నగదు బహుమతుల అందజేత

యూనివర్సిటీకి చెందిన 51 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన పి. వైష్ణవికి 2500 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వి. బద్రీనాథ్ కు 1500 రూపాయలు మరియు తృతీయ స్థానం పొందిన పి. ప్రవల్లికకు 1500 రూపాయల నగదు పురస్కారాలు అందజేశారు. అలాగే నాలుగో మరియు ఐదో స్థానాల్లో నిలిచిన ఎం. సుధాశ్రీ మరియు ఎస్.కె. జబీనాకు 500 రూపాయల చొప్పున నగదు బహుమతులు ప్రదానం చేశారు.

### పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రో. ఎ. పద్మజ, ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రో. వై. వి. రామిరెడ్డి, రాష్ట్ర కోశాధికారి ప్రో. ఎం. రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రో. రంజని మరియు ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎన్. బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వీరితో పాటు డాక్టర్ వివేక్, వీరనారాయణ రెడ్డి, మధు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# కుటుంబ వ్యవస్థకు మూలస్తంభం మహిళ

## - టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) డా. ఎ. శరత్

### 32 మంది మహిళా ఉద్యోగులకు పద్మావతి అవార్డులు

### మహతి కళాక్షేత్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



తిరుపతి ,మహి న్యూస్,మార్చి 9:: భారతీయ కుటుంబ వ్యవస్థకు మహిళ మూలస్తంభమని, పండితులకు వేదం ఎంత పవిత్రమో గృహాలకు గృహలక్ష్మి అంతే పవిత్రమని టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) డా. ఎ. శరత్ పేర్కొన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి, దేశ ప్రగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి మనిషికి తల్లి మొదటి



గురువని, పిల్లలకు ధర్మం, సంస్కారం, విలువలు నేర్పేది తల్లేనని తెలిపారు. తల్లి సద్గుణవంతురాలైతే కుటుంబం సుస్థిరంగా ఉంటుందని, కుటుంబం బాగుంటే సమాజం శాంతియుతంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సమాజం అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం కూడా ప్రగతి మార్గంలో ముందుకు సాగుతాయని అన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా మార్గదర్శకులుగా నిలుస్తారని వివరించారు. టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ, సనాతన ధర్మంలో మహిళకు అత్యున్నత స్థానం కల్పించబడిందన్నారు. స్త్రీని దేవతగా పూజించే సంప్రదాయం భారతదేశానికి ప్రత్యేకమని తెలిపారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని చెప్పారు. నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ సమాజ పురోగతికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. న్యూఢిల్లీకి చెందిన మిత్రావక్, డిజిటల్ మహిళ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో ఆశ్లేష మాట్లాడుతూ, మహిళల్లో అపారమైన శక్తి, చైతన్యం నిక్షిప్తమై ఉందన్నారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్న గౌరవస్థానం ప్రపంచానికి ఆదర్శమని తెలిపారు. ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ సుఖశాంతులు, ఐశ్వర్యం వర్ధిల్లుతాయని పేర్కొన్నారు. డిఆర్‌డిఓ శాస్త్రవేత్త డా. చంద్రిక కౌశిక్ మాట్లాడుతూ, సమాజంలో సానుకూల మార్పు రావాలంటే మహిళలు ముందుగా తమను తాము ప్రాధాన్యంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ సభ్యులు బాధ్యతలను పంచుకుంటే మహిళలపై ఒత్తిడి



తగ్గుతుందని తెలిపారు. ఇంటి పనులు, పిల్లల సంరక్షణ వంటి బాధ్యతలను కుటుంబ సభ్యులు కలిసి పంచుకోవడం ద్వారా సమతుల్య జీవనం సాధ్యమవుతుందని సూచించారు.

### పద్మావతి అవార్డులు

టీటీడీలోని పలు విభాగాల్లో విశేష సేవలు అందిస్తున్న 32 మంది మహిళా ఉద్యోగులకు ఈ సందర్భంగా పద్మావతి అవార్డులు ప్రదానం చేశారు. వారిని శాలువాతో సత్కరించి, 5 గ్రాముల వెండి డాలర్ మరియు శ్రీ పద్మావతి అమ్మవారి జ్ఞాపిక అందజేశారు. అదేవిధంగా రాబోయే ఏడాది కాలంలో పదవీ విరమణ చేయనున్న 78 మంది మహిళా ఉద్యోగులను కూడా శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల బృందం ప్రదర్శించిన భరతనాట్యం, వీణా వాద్యకచేరి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, క్విజ్, గాత్ర సంగీత పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. టీటీడీ మహిళా ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా. కృష్ణవేణి, టీటీడీ పీఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి పి. నీలిమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనందరాజు, పలువురు మహిళా డిప్యూటీ ఈఓలు, ఇతర అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా ప్రతిభా మూర్తులకు సన్మానం




తిరుపతి, మహి న్యూస్, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక హతిరాంజీ కాలనీలోని చైతన్య భారతి హైస్కూల్‌లో ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ తహసున్నీసా బేగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 20 మంది మహిళలకు ఈ సందర్భంగా "షి సపోర్ట్ ఐకానిక్ అవార్డులను" అందజేశారు.

### మహిళా విద్యతోనే సాధికారత

కార్యక్రమంలో మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్




ఆర్. ఉష మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు లింగ వివక్ష లేకుండా బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె పేర్కొన్నారు. సేవా దృక్పథంతో మహిళలను గుర్తిస్తున్న ఉయ్ సపోర్ట్ ట్రస్ట్ కార్యకలాపాలను ఆమె అభినందించారు.

### సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తత అవసరం

ఏసీబీ విభాగం ఏఎస్పీ బి.హెచ్. విమల కుమారి విద్యార్థినులతో ముచ్చటిస్తూ, 'బ్యాడ్ టచ్ - గుడ్ టచ్' పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. మహిళలు ఆత్మరక్షణ విద్యలను అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

### క్రమశిక్షణతో కూడిన విద్యే విజేతగా నిలుపుతుంది

సిఐడి విభాగం డిఎస్పీ ఏ. పద్మలత మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రమశిక్షణ అలవర్చుకుని తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పిల్లల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అవసరమని ఆమె పేర్కొన్నారు.

### భవిష్యత్తు కార్యాచరణ

ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ తహసున్నీసా బేగం మాట్లాడుతూ, మహిళలకు సమాన హక్కులతో పాటు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భవిష్యత్తులో మహిళలు మరియు విద్యార్థినుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా 10 మంది ఇంపాక్ట్ ట్రైనర్లను దుశ్శాలువాలతో సత్కరించారు.

### పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కె. రమాదేవి, జనార్ధన్ రెడ్డి, హరి, ఎస్. ఖాదర్ బాషా, బండి మధుసూదన్ రెడ్డి మరియు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



## జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే

# సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం

### నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలి

### డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్




కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కర్నూల్ కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర అధ్యక్షత జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా,జిల్లా నాయకులు హుస్సేన్ భాష, ప్రకాష్ రంగప్ప, మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు వరాల వర్షం కురిపించిందన్నారు.కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు.అందులో ప్రధానంగా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు.అదేవిధంగా సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఉద్యోగం కల్పించేంతవరకు 3000 రూపాయలు నిరుద్యోగులకు ఇస్తామని, బడ్జెట్లో ఏ ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఏ రకంగా మూడు వేల రూపాయలు ఇస్తారని ప్రభుత్వాన్ని ఎద్దావ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయక పోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అంధక యూనివర్సిటీలలో విద్యార్థులు చేరక చాలా డిపార్ట్మెంట్లో సీట్లు మిగిలిపోతున్నాయని భర్తీ చేయకపోతే యూనివర్సిటీలు రాబోయే రోజుల్లో కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు.అదేవిధంగా డీఎస్సీ మరియు స్పెషల్ ఎడ్యుకేషన్ నోటిఫికేషన్, ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, పశుసంవర్ధక శాఖలో, లైబ్రరీ శాఖలలో చాలా పోస్టులు ఖాళీ ఉన్నాయని సంవత్సరాల తరబడి అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని శాఖలో ఉన్న కాళీ పోస్టులు భర్తీ చేయాలని లేకపోతే నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు హరి కిషన్ రెడ్డి, సుకన్య, సాయి ఉదయ్, డివైఎఫ్ఐ నాయకులు శంకర్ రాము, శివ, హరి, అంజి, వీరేష్, మహేష్, ఆజాద్, సికిందర్,ధను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్లను అణచివేస్తున్న కూటమి ప్రభుత్వం

### బి ఎస్ పి జిల్లా ఇన్చర్జ్ గాడి అరుణ్ కుమార్



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు పొంతనే లేదని అరుణ్ కుమార్ పేర్కొన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్రాన్ని అప్పులమయ0 చేస్తున్నారు. గాని సంపద సృష్టించే విధంగా అడుగులు వయడం లేదన్నారు.గ్రామ విలేజ్ సర్వేయర్ల కనీస సమస్యలను సైతం పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రావడంలేదని వారి పదోన్నతులు, కనీస పేస్కేళ్ల నిర్ధారణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ హెచ్చరించింది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ఇతర ఉద్యోగుల మాదిరిగానే సర్వేయర్ల పేరోల్లో మార్పు చేయాలన్నారు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ రూ.30 వేల బేసిక్ పే ఉండగా, సర్వేయర్లకు మాత్రం రూ.25,200 మాత్రమే ఉంది. దీన్ని అందరితో సమానంగా పెంచుతామని, ప్రమోషన్ ఛానల్ కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం యధావిధిగా ఆ హామీని తుంగలో తొక్కిం ది. కనీస వేతనం కూడా ఇవ్వకుండా ప్రస్తుతం ఉన్న జీతాన్నే కేవలం పోస్టు పేరు మార్చి ఇచ్చేందుకు ప్రభు త్వం నివేదిక తయారు చేయడం గ్రామ సర్వేయర్లను నమ్మించి మోసం చేయడమే అన్నారు. 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న విలేజ్ సర్వేయర్లకు గ్రేడ్-1 పదోన్నతితో పాటు పే స్కేలును కనీసం రూ.34,580 నిర్ణయించాలనే డిమాండ్ను ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు.గ్రామ సర్వేయర్ కనీస విద్యార్హత డిప్లమోగా సవరించాలని, రీసర్వేలో క్యూజీఐఎస్, సీఓఆర్ఎస్, ఆటో సీఏడీ వంటి సాంకేతిక నైపు ణ్యాలు ఉన్న గ్రామ సర్వేయర్లను టెక్నికల్ రోల్ కింద గుర్తించి ప్రత్యేక పేస్కేలు అమలు చేయాల న్నారు.5 సంవత్సరాలుగా పైస్థాయి నుంచి మండల స్థాయి వరకు పదోన్నతులు వస్తున్నాయని, అయితే విలేజ్ సర్వేయర్ పోస్టులకు స్పెషల్ గ్రేడ్ సర్వేయర్స్, గ్రేడు-2 నుంచి గ్రేడు-1 సర్వేయర్ పదోన్న తులు రావడంలేదన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ సర్వేయర్ల న్యాయమైన డిమాండ్లకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## మైరా ఎస్టేటిక్ క్లినిక్ ను ప్రారంభించిన

### - హీరోయిన్ పాయల్ రాజ్ పుత్



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: కర్నూలు లో హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ సందడి చేశారు. కర్నూలు నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మైరా ఎస్టేటిక్ సెంటర్ ను పాయల్ రాజ్ పుత్ ప్రారంభించారు.



ఆదునాతనమైన ఏఐ బేస్డ్ ఇస్తాటెక్ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని రాజ్ పుత్ తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కర్నూలు కు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇక్కడి ప్రజలు తనకు ఘనస్వాగతం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఎంఏసి చైర్ పర్సన్ అండ్ ఫౌండర్ శ్రీవల్లి కొర్రపాటి మాట్లాడుతూ ఏ ఐ టెక్నాలజీ ద్వారా మైరా ఎస్తేటిక్ క్లినిక్ ను కర్నూల్ లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.అందరికి అందుబాటు ధరల్లో మేము స్కిన్ మరియు హెయిర్ సమస్యలకు పరిస్కారం చూపిస్తామని, మా సర్వీసులను అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.

## ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో

# వేగవంతంగా పరిష్కరించండి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు, మహి న్యూస్, మార్చి 09:- ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును సమయానుకూలంగా పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఇంకా కొన్ని అర్జీలు ఇంకా ఓపెన్ చేయలేదన్నారు.. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్మెంట్లు స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్లో పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

# ఉద్యోగాల పేరుతో 40 లక్షలు కుచ్చుటోపి పెట్టిన మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్

### నజీర్ అహ్మద్ పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

### కలెక్టరేట్ ముందు బాధితుల ఆందోళన



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: ఉద్యోగాల పేరుతో 40 లక్షలు వసూలు చేసుకుని కుచ్చుతోపి పెట్టిన ఎమ్మిగనూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్ ముందు బాధితులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత సమాఖ్య అధ్యక్షులు కొమ్మపాలెం శ్రీనివాస్,మాల మహానాడు నాయకుడు నరసన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షులు నేపాల్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రస్తుతం ఒక సంఘటన హాట్ టాపిక్ గా మారిందన్నారు.పట్టణ ప్రజలందరి నోట ఒకటే మాట ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ టోకరా, నిరుద్యోగులను బురిడీ కొట్టించిన వైస్ చైర్మన్, ఉద్యోగాల పేరుతో శఠగోపం పెట్టిన మోసగాడు, నిరుద్యోగులను నట్టేట ముంచిన మహా మాయగాడు,అంటూ ఏ నోట



విన్న ఇదే మాట వినపడుతోందన్నారు.వివరాల్లోకి వెళితే ఎమ్మిగనూరు పట్టణంలో వైసిపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న నజీర్ అహ్మద్ కౌలు రాజు అనే స్వీపర్ సాధారణ వ్యక్తిని సూపర్వైజర్ గా నియమించి అతని ద్వారా ఎమ్మిగనూరు మరియు ఎమ్మిగనూరు పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వారికి ఉద్యోగాలు ఇప్పిస్తానని 15 మంది దగ్గర నుండి ఒక్కొక్కరి దగ్గర రెండు లక్షల యాభై వేలు రూపాయలు సుమారుగా 40 లక్షల రూపాయలకు పైగా కుచ్చుటోపి వేసిన సంఘటన ఎమ్మిగనూరు పట్టణంలో జరిగిందన్నారు. నజీర్ అహ్మద్ పథకం ప్రకారంగానే ప్రణాళిక అమలు చేస్తూ బాధితులకు మీరందరూ కౌలు అనే వ్యక్తికి డబ్బులు ఇవ్వండి నేను ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పడం జరిగిందని బాధితులు చెబుతున్నారు. సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తానని బాధితులను మోసం చేస్తూనే ఉన్నాడనీ ఆవేదన చెందారు.తర్వాత వైసిపి పదవీకాలం ముగిసిన తర్వాత బాధ్యతలు వెళ్లి డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా కాస్త సమయం ఇస్తే ఇస్తానని చెబుతూ కాలయాపన చేయడంతోనే సరిపోయిందన్నారు.చివరికి బాధితులు గట్టిగా నిలదీయగా నాకు సంబంధం లేదు కౌలు రాజు డబ్బులు ఇచ్చారు కాబట్టి కౌలుని అడగాలని చెబుతూ తనతో సన్నిహిత్యం కలిగిన 69 బ్యాచ్ తో బాధితులని బెదిరించడం పరిపాటిగా మారిపోయిందన్నారు.తనకు అనుకూలమైన కౌన్సిలర్లు మరియు కొందరు విలేకరులతో అసత్య ఆరోపణలు అంటూ



బాధితుల ఆవేదనను అరణ్య రోధనలా మారుస్తున్నాడనీ ఆందోళన చెందారు.అసత్య ఆరోపణలు అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు భయపడిన బాధితులు ఆయన అధికారాన్ని పలుకుబడిని చూసి సైలెంట్ గా ఉండడం జరిగింది.ఉద్యోగం వస్తుందని కొండంత ఆశతో అధిక వడ్డీలకి తెచ్చి మోసగాడి చేతిలో పెట్టి వడ్డీలు కట్టలేక చిత్ర హింసలు అనుభవిస్తున్నామని తన కొడుకుకు ఉద్యోగం వస్తే తమ జీవితాలు మారిపోతాయని అధిక వడ్డీలకు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల దగ్గర అప్పు తెచ్చి మరి కఠిన ఓ తండ్రి చివరికి వాటిని తీర్చే దారి కానరాక ఆ మానసిక వేదనకు లోనై చనిపోయిన సంఘటన ఊరి ప్రజలకు కన్నీటిని తెప్పించిన సంఘటన చూడవచ్చు అన్నారు.చివరికి బాధితులు దళిత,మానవ హక్కుల, మరియు ప్రజా సంఘ నాయకుల్ని ఆశ్రయించగా వారి ద్వారా ఈరోజు కర్నూలు పట్టణంలో కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 15 మంది బాధితులు హాజరై జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కు తమ గోడును వెల్లబోసుకోవడం జరిగిందన్నారు.తమకు ఏదైనా జరిగిన అది నజీర్ మరియు వైసిపి నాయకులైన శివప్రసాద్, ఖాసిం బేగ్,నీలకంఠ, చంద్రశేఖర్, షరీఫ్ లు బాధ్యత వహించాలని వారు విన్నవించారు.బాధితుల కన్నీటి ఆవేదన అర్థం చేసుకున్న అధికారి దీనిని ఒక ప్రత్యేక కేటగిరిగా పరిగణించి బాధితులకు లక్షల రూపాయల ఆర్థిక నష్టం కలిగించిన మోసగాడిపట్ల పారదర్శకమైన విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం బాధితులకు అండగా దళిత మానవ హక్కుల ప్రజా సంఘం నాయకులు కలెక్టరేట్ గేటు ఆవరణ ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. నాయకులు ముక్తకంఠంతో బాధితులకు న్యాయం జరిగే దాకా తమ పోరాటం ఆగదని అధికారులు న్యాయం చేయలేని పక్షంలో దశలవారు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జడ రవి, జై భీమ్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సుమాల ముత్తు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్,ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గుండు పోగుల నేపాల్,రమేష్, ప్రసన్నకుమార్,భీమన్న మరియు బాధితులు పాల్గొన్నారు.

## రైతుల సమక్షంలో భూ కొలతలు తీసుకుని పారదర్శకంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

డోన్/నంద్యాల, మహి న్యూస్, మార్చి 09:- డోన్ నియోజకవర్గంలోని కొత్త బురుజు గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రెవెన్యూ శాఖను పూర్తిగా అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రైవేట్ భూములను కూడా 22ఏ కింద నమోదు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేసారని పేర్కొన్నారు. అడిగిన భూమి ఇవ్వకపోతే ఆ భూములను 22ఏలో పెట్టే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రైవేట్ భూములపై అజమాయిషీని కొందరి చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నించారని, అప్పీల్కు వెళ్లే అవకాశాన్ని కూడా లేకుండా చేయాలనుకున్నారని తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో పట్టాదారు పుస్తకాన్ని కాల్చి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చానని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి భూ రికార్డుల్లో ఉన్న తప్పులను సరిదిద్దే చర్యలు చేపట్టామని ముఖ్యమంత్రి వివరించారు. రైతుల భూములు వారసత్వంగా వచ్చినవైనా, స్వయంగా కష్టపడి కొనుగోలు చేసినవైనా వాటికి సంబంధించిన పుస్తకాలపై ఫోటోలు ముద్రించడం వంటి చర్యలు తీసుకోవడం అనవసరమని అన్నారు. ఫోటోల ముద్రణ కోసం సర్వే రాళ్లపై కూడా ముద్రించి సుమారు రూ.750 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. తాను రాష్ట్రవ్యాప్తంగా పర్యటించినప్పుడు భూ సమస్యలపై వేలాది అర్జీలు వచ్చాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు దాదాపు 20 నెలలు పట్టిందని తెలిపారు. ప్రస్తుతం రైతుల సమక్షంలోనే భూ కొలతలు తీసుకుని, వారి ఆమోదంతో భూ వివరాలు నమోదు చేసి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. భూ రికార్డులను ఎవరూ తారుమారు చేయకుండా ఉండేందుకు క్యూఆర్ కోడ్ విధానం అమలు చేస్తున్నామని, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా అధికారులు తప్పు చేసినా గుర్తించే విధంగా వ్యవస్థను బలోపేతం చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త పట్టాదారు పుస్తకాలను ఎవరూ ట్యాంపర్ చేయలేరని స్పష్టం చేశారు. రూపాయి అవినీతి లేకుండా రైతులకు ఉచితంగా పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నామని, ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాలు ఉండగా గత ప్రభుత్వంలో 6,860 గ్రామాల్లో సర్వే నిర్వహించి, అనేక తప్పులతో 19.93 లక్షల పాసు పుస్తకాలు ఇచ్చారని అన్నారు. ఆ రికార్డుల్లో జరిగిన తప్పులను సరిచేసి మళ్లీ కొత్తగా రైతులకు పుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. రిజిస్ట్రేషన్ విధానాన్ని కూడా సులభతరం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు విశ్వసించి అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో పార్లమెంట్ స్థానం సహా ఎనిమిది స్థానాలను కూటమి అభ్యర్థులు గెలిచారని గుర్తు చేశారు. ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వంలో అనేక కుంభకోణాలు, వివాదాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కల్తీ మద్యం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఎక్సైజ్ శాఖలో నెలకు వంద కోట్ల రూపాయల వరకు అవినీతి జరిగిందని విమర్శించారు. ప్రజల ఆరోగ్యం కంటే డబ్బులకే ప్రాధాన్యం ఇచ్చారని, తిరుమల లడ్డూలో ఉపయోగించే నెయ్యి కూడా కల్తీ చేశారని ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంలో ఒకప్పుడు ముఠా తగాదాలు తీవ్రంగా ఉండేవని, ఎన్నికల సమయంలో డబ్బుల కంటే బాంబులు అడిగే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యంలో ఉండకూడదని భావించి ఈ ప్రాంతంలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని చెప్పారు. గ్రామాల్లో ప్రశాంతత నెలకొల్పేందుకు పరస్పర విభేదాలు ఉన్న నేతలను కూడా కలిపామని తెలిపారు. డోన్ నియోజకవర్గంలో 30 చెరువులకు హంద్రీనీవా ప్రాజెక్ట్ ద్వారా నీరు అందించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును ప్రారంభించినది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. రాయలసీమలో హంద్రీనీవా, నగరి గాలేరు, ఎస్ఆర్బీసీ, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, వాటిని పూర్తి చేసే అదృష్టం తనకు దక్కిందని తెలిపారు. భగీరథుని స్ఫూర్తితో రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందించాలన్నదే తన సంకల్పమని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో నీరు నిల్వ ఉండేలా చేసి పొలాలన్నీ పచ్చగా మారేలా చర్యలు తీసుకుంటామని, రాయలసీమను ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాయలసీమలో ఉత్పత్తి అయ్యే పంటలను దేశవ్యాప్తంగా మార్కెట్ చేయడంతో పాటు మెరుగైన విత్తనాలు, కొత్త రకాల పంటలను కూడా ఈ ప్రాంతానికి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో రైతుల ఆదాయం పెంచేందుకు ఉద్యానవన పంటలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మామిడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని చెప్పారు. మామిడి పండ్ల ధరలు తగ్గిన సందర్భాల్లో రైతులకు నష్టపోకుండా ఉండేందుకు కిలోకు రూ.4 చొప్పున సబ్సిడీ అందజేశామని వివరించారు. అలాగే మామిడి పండ్లకు తొడిగే కవర్లపై 50 శాతం సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. కవర్లు తొడిగిన మామిడి పండ్లు మెరుగైన నాణ్యతతో ఉండటంతో రైతులకు మంచి ధర లభిస్తోందని చెప్పారు. ఇటువంటి పండ్ల ద్వారా రైతులకు ఎకరాకు సుమారు రూ.40 వేల వరకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో మామిడి పండ్లకు టన్నుకు సుమారు రూ.1.70 లక్షల వరకు ధర లభిస్తోందని తెలిపారు. రాయలసీమను దేశంలో ప్రముఖ హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి సుమారు రూ.30 వేల కోట్ల నిధులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది చేస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి ఖండించారు. తిరుమల లడ్డూ కల్తీ, మద్యం అవినీతి, భూ దోపిడీ వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా ప్రక్షాళన చర్యలు చేపడుతున్నప్పటికీ వాటిపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. తిరుమల లడ్డూ అంశంపై సీబీఐ ఇచ్చిన నివేదికపై కూడా అపోహలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. వేంకటేశ్వర స్వామి పవిత్రతకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఎవరు చేసినా అలాంటి చర్యలను ఉపేక్షించబోమని తెలిపారు. తాను ఎప్పుడూ పేదల సంక్షేమం కోసమే కష్టపడుతున్నానని, పేదలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తల్లికి వందనం' పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కో కుటుంబానికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ 'స్త్రీ శక్తి' కార్యక్రమం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటివరకు మహిళలు సుమారు 50 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేసినట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ కాలంలో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొంటూ, నంద్యాల జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లలో ఉన్న గుంతలను తొలగించి మెరుగుపరిచామని తెలిపారు. అలాగే పంచాయతీ రాజ్ పరిధిలోని రోడ్లను కూడా పూర్తిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం రూ.4 వేల కోట్ల నిధులను కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కర్నూలులో డ్రోన్ సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, అనంతపురాన్ని ఎయిరో స్పేస్ సిటీగా అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారం మోపారని ఆయన విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోదని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అందించేందుకు వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటూ, ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలతో ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరో ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. పేదల సంక్షేమం కోసం 'పీ4' విధానాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి వైకుంఠ పాళి ఆటలా ఉండకూడదని, స్థిరంగా ముందుకు సాగేలా సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 65 ఫిర్యాదులు

### త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు ప్రతినిధి మహిన్యూస్ మార్చి 09: కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని బెంగుళూరులోని డెలాయిట్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పామిడికి చెందిన చింతల సోమశేఖర్ రూ. 1 లక్ష తీసుకొని మోసం చేశాడని ఆదోని పట్టణంకు చెందిన నరేంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు.మేమిద్దరం 10 ఏళ్ళుగా దూరంగా ఉన్నాము. నా పేరు మీద గూడూరులో ఉన్న ఒక ప్రవేట్ స్కూల్ ను నా భర్త రమేష్ ఆక్రమించుకోవాలని నా యొక్క సంతకాలను ఫోర్జరీ చేశారని, నా పిల్లలను పట్టించుకోకుండా ఆస్తి, చౌక్ బౌన్స్ కేసులతో వేధింపులకు గురి చేస్తున్నారని కర్నూలు కు చెందిన రాధిక ఫిర్యాదు చేశారు.నా కళ్ళు సరిగా కనబడవు,బ్యాక్ లాగ్ పోస్టుల క్రింద కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం వచ్చింది . అక్కడ సూపర్ వైజర్ గా పని చేస్తున్న రఘు బాబు ఆఫీసు ఫైల్స్ లో సంతకాలు చేయాలని చెప్పి , నా కళ్ళు సరిగా కనపడని కారణంగా నన్ను నమ్మించి శ్రీరామ్ ఫైనాన్స్ లోన్ పేపర్ల మీద ష్యూరిటి సంతకాలు చేయించుకున్నారు. రూ. 7 లక్షల లోన్ కట్టక పోవడంతో ఫైనాన్స్ ఆఫీసు నుండి నోటిసులు వస్తున్నాయని ఈ సమస్యకు కారణం అయిన సూపర్ వైజర్ రఘుబాబు, లలితమ్మ, కిరణ్ అనే వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన పబ్బతి నారాయణ ఫిర్యాదు చేశారు.పలు పాఠశాలలు, కళాశాలలో విద్యాంజలి పథకం క్రింద ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరబాద్ కు చెందిన సుజాత ఠాకుర్ రూ. 40 లక్షల వరకు డబ్బులు తీసుకొని మోసం చేసిందని కర్నూలు. బి.క్యాంపుకు చెందిన అహ్మమ్మద్ ఉన్నీషా ఫిర్యాదు చేశారు.కర్నూలు రాం ప్రియనగర్ లో ఉన్న నా ప్లాట్ ను ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బుధవార పేటకు చెందిన శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. నా ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని, నా పెద్ద కుమారుడు సరిగా పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సి. బెళగల్ మండలం, కంపాడు గ్రామానికి చెందిన యశోదమ్మ ఫిర్యాదు చేశారు. నా భర్త గుండెపోటుతో చనిపోయినాడు.నా భర్త పేరు మీద వచ్చిన ఇన్సూరెన్స్ ( జీవిత భీమా) డబ్బులు ఇవ్వకుండా



ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలంకు చెందిన సుగుణమ్మ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐ శివ శంకర్ పాల్గొన్నారు.

## భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి...శ్రీ చింతకొటమ్మ తల్లి

### భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం




సుండుపల్లి /రాయచోటి. మహిన్యూస్. మార్చి:9: పిలిచే పలికే దైవంగా...భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా...వెలసిన శ్రీ చింతకొటమ్మ జాతర ఉత్సవాల లో భాగంగా వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు పూజారివాండ్ల పల్లె వద్ద వెలసిన ప్రాచీన చింతకొటమ్మ జాతరలో భాగంగానే ఊరేగింపు తూర్పు హరిజనవాడ నుండి మేళ మేళాలు, తాళాలు భాజా భజంత్రీలు,బాణాసంచా పేలుళ్ల మధ్య ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారిని పల్లకిలో తీసుకొచ్చి ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూలవిరాట్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో,వివిధ రకాల నగలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు చేపట్టి పుట్ట బంగారు పూజించడం జరిగింది. రాత్రి ఆషాది వారిచే అమ్మవారి కథ ఆలపించారు. అలాగే 9 వ తేదీ సోమవారం ఉదయం పుట్ట బంగారు తేవడం,పాలు పొంగపెట్టడం,కల్లు సాంగ్యం,కనక తొక్కడం,ఆషాధి వారిచే గావు పట్టడం వేడుకగా రాత్రికి విద్యుత్ దీపాలతో అలంకరించబడిన చాందిని బండ్ల ప్రదర్శన ఉంటుంది




## అక్రమ సంపాదనకు పాల్పడుతున్న మండల విద్యాశాఖ అధికారిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి.



పోరుమామిళ్ల. మహిన్యూస్. మార్చి:9: ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్న పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి వెంకటయ్య పై చర్యలు తీసుకోవాలని సోమవారం కడప కలెక్టర్ కార్యాలయంలోని జరుగుతున్న గ్రీవెన్స్ లో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాల సుమంత్,వీరపోగు రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పోరుమామిళ్ల మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా చదువు పేరుతో విద్యార్థుల వారి తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులతో దోపిడీ చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా వారి దగ్గర ముడుపులు తీసుకుంటూ వారి పక్షాన వ్యవహరిస్తున్న ఎంఈఓ వెంకటయ్య గారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలుమార్లు విద్యాశాఖ అధికారి గారికి సమాచారం ఇచ్చిన ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన విషయం. చదువు పేరుతో మోసం చేసే వారిపై చర్యలు తీసుకునే అధికారిగా ఉంటూ వారికి తొత్తుగా వ్యవహరించడం సరికాదని వారన్నారు. అదేవిధంగా వారిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు సమస్య గురించి విన్నపించుకున్న లెక్క చేయని విధంగా ప్రవర్తించడం సరికాదని ఇప్పటికైనా అధికారులు నిద్ర వీడి ఎంఈఓ గారి పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కడప నగర ఉపాధ్యక్షులు అఖిలేష్, కార్తీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్ఎస్ యు ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన

### - జిల్లా విద్యాశాఖ అధికారి



రాయచోటి టౌన్.మహిన్యూస్. మార్చి:9: రాయచోటి కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ఆర్ఎస్ యురూపొందించిన ప్రత్యేక సంచికను సోమవారం రాయచోటి పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ నిత్యం విద్యార్థుల సమస్యల పరిష్కార సాధన కోసం పోరాడుతోందన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా ఉద్యమాలు చేసిన చరిత్ర గల విద్యార్థి సంఘం ఆర్ఎస్ యు అన్నారు. అందులో భాగంగానే సోమవారం రాయచోటి పట్టణంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం చేతుల మీదుగా ఆర్ఎస్ యు రూపొందించిన ప్రత్యేక సంచిక ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. ఈ ప్రత్యేక సంచికలో నేడు జరుగుతున్న విద్యా విధానాలపైన ఆర్టికల్స్ తో పాటు అనేక అంశాలు ఉన్నాయని,ప్రతి ఒక్కరు ఈ సంచికను చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు,ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలోపాల్గొన్నా

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సి ఏం సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు. మహిన్యూస్. మార్చి:9: స్థానిక పురపాలక కూరగాయల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి





సి.ఎం. సురేష్ నాయుడు పాల్గొని ముస్లింసోదరులతో కలిసి ఇఫ్తార్లో భాగస్వామ్యం కావడం జరిగింది. రమజాన్ పవిత్ర నెలలో పరస్పర సౌహార్దం, స్నేహభావం పెంపొందించే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మార్కెట్ అసోసియేషన్ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ వి.ఎస్. ముక్తియార్ మరియు నంద్యాల కొండారెడ్డి , ప్రొద్దుటూరు ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

వై ఎస్ ఆర్ కడప,మహి న్యూస్ మార్చి 09: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు అధికారులు వారు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు.. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ సమావేశపు మందిరం నందు..ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను





స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీలు సమర్పించడంజరుగుతుందని వారికి నాణ్యమైన,సంతృప్తి స్థాయి లో పరిష్కారం చూపే విషయంలో అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ను ఇచ్చి నిర్వహిస్తోందని,ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. జిల్లా అధికారులు వారికి అందిన అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించి సమీక్షా చేయాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..

1) కడపకు చెందిన షేక్ సలీమ్ గారు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. 2) కమలాపురం మండలం కలసపాడు గ్రామానికి చెందిన జి. అనంతనాయుడు గారు రేషన్ కార్డులో తమ కూతురు పేరును నమోదు చేయవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. 3) కమలాపురం మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిన్న ఓబులేసు గారు కొత్త పైప్‌లైన్ కనెక్షన్ కోసం అర్జీ సమర్పించారు. 4) జమ్మలమడుగు మండలానికి చెందిన లక్కిరెడ్డి సాంబశివరెడ్డి గారు రాస్తాకు సంబంధించిన భూ సమస్య ను పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు. 5) పెండ్లిమర్రి మండలం గంగపేరూరు గ్రామానికి చెందిన మామిడి మురళి మోహన్ గారు తమ వ్యవసాయ భూమిలో బోరు అవసరార్థం విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. 6) రాజంపేట మండలానికి చెందిన యం. మల్లికార్జున గారి తండ్రి ఆర్టీసీలో పని చేస్తూ స్వచ్ఛంద విరమణ (వాలంటరీ రిటైర్మెంట్) పొందారు. ఆయనకు పెన్షన్ మంజూరు చేసి త్వరితగతిన న్యాయం చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ.ఓబులమ్మ,కో-ఆపరేటివ్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరుకున్నజంట హత్యల రిలే నిరాహార దీక్షలు

### దళిత యువకుల జంట హత్యల కేసులో నిజాలను నిగ్గు తేల్చాలి
### సంఘీభావం తెలిపిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య
### వెంటనే సిట్ ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా లోతైన దర్యాప్తును చేపట్టాలి
### విచారణను వేగవంతం చేసి దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
### మృతుల బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి



బ్రహ్మంగారి మఠం. మహిన్యూస్. మార్చి: 9:: సామాజిక పరివర్తకులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఇటీవల బ్రహ్మంగారి మఠం మండలం లో జరిగిన జంట హత్యలను నిరసిస్తూ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రిలే నిరహార దీక్షల శిబిరాన్ని నేడు మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో మాదిగ సందర్శించారు. అనంతరం వారు దీక్షపరులకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జోనస్ మాట్లాడుతూ జంట హత్యల కేసులో నిజాలను నిగ్గు తేల్చాలని, వెంటనే సిట్ ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా లోతైన దర్యాప్తును చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిచ్చుక బాబు మాదిగ మాట్లాడుతూ విచారణను వేగవంతం చేసి దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈరి జోనస్, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చుక బాబు, జిల్లా గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి సల్లగాల్ల వెంకట రమణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. హరినాథ్ ,బద్వేల్ నియోజకవర్గం వై.ఓబయ్య, బ్రహ్మంగారి మఠం మండలం అధ్యక్షుడు కొడవకంటి గురయ్య, మైదుకూరు నియోజకవర్గం నాయకులు యల్లుగాల్ల బాలాజీ, నారు సురేష్, సత్యాల బాల సుబ్బయ్య, గజ్జల ప్రవీణ్, రామాంజనేయులు , చిన్నిగల్ల వెంకట రమణ , ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎం ఇ ఎఫ్, అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ పెంపుదల వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. కెవిపిఎస్

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ నెత్తిన పెట్టుకొని నిరసన
### ప్రజల పైన భారాలు మోపితే తగిన గుణపాఠం చెబుతాం
### కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు సగిలి రాయప్ప డిమాండ్.



బద్వేల్.. మహిన్యూస్. మార్చి:9: బద్వేల్ పట్టణంలో పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గ్యాస్ సిలిండర్ నెత్తిన పెట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి సాగిలి రాయప్ప మాట్లాడుతూ..... కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిలిండర్ పై 60 రూపాయలు వాణిజ్య సిలిండర్ పై 115 రూపాయలు ధరలు పెంచి పేద ప్రజలపై భారాలు మోపి ప్రజల నడ్డి విరుస్తున్నారు అలాగే ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నాయి ఊహించినట్లుగానే భారత్ పై ప్రవం పడి మొదటిగా గ్యాస్ పై ప్రభావం చూపుతుందన్నారు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు నేపథ్యంలో చమురు మార్కెటింగ్ సంస్థలు ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు ధరను భారీగా పెంచాయి 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు ధరలను 60 రూపాయలు వాణిజ్య గ్యాస్ సిలిండర్లు ధరను 115 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి విజయవాడలో వంట గ్యాస్ సిలిండర్ ధర 937 రూపాయలకు చేరింది దేశ రాజధాని ఢిల్లీలో 913 రూపాయలు చేరింది ముంబైలో 912, 50 పైసలు చేరింది పెరిగిన ధరలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి తేవడం సిగ్గుచేటు అన్నారు నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 11 నెలలు రెండుసార్లు క్యాష్ ధరలు పెంచడంతో సామాన్య మద్దతు ప్రజలపై 630 కోట్లకు పైగా భారం పడుతుంది అటు నిత్యవసరాలు ఇటు నిత్యవసరాలు గ్యాస్ ధరలు పెంపుతో సామాన్య ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు . కొత్తగా పెరిగిన గ్యాస్ రేటు ధరను శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయని కంపెనీలు శనివారం ప్రకటించాయి ఒకవైపు నిత్యవసర ధరలు చాప కింద నీరు లాగా పెరుగుతుండగా దానికి తోడుగా ఇప్పుడు ఎల్పీజీ సిలిండర్ రేటు బొగ్గు ఉంటున్నాయి ఇప్పటికి రాష్ట్రంలో సామాన్యుల జీవనం అతలాకుతలంగా అయింది పనులు దొరకగా చేతుల చిల్లిగవ్వ లేకపోవడంతో మార్కెట్లో కొనుగోలు శక్తి భారీగా పతనమైంది సామాన్యులను ధరల భారం నుంచి ఆదుకోవలసిన ప్రభుత్వం వారిని గాలికి వదిలేసింది కనీసం చౌక దుకాణంలో సబ్సిడీపై ఇచ్చే కందిపప్పు కూడా రద్దు చేసింది ఇలాంటి దుర్భర పరిస్థితిలో నిత్యవసరాలలో అతి ముఖ్యమైన వంట క్యాష్ రెడ్డి పెంపు సామానులపై బుద్ధి పండగ మారిందని వారన్నారు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటిన్నరకు పైగా యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ ఉన్నాయని సగటుకున ఒక కుటుంబం ఏడాదిక సరిపడిన ఏడు సిలిండర్లను వినియోగిస్తుందని ఈ నేపథ్యంలో పెరిగిన ధరలతో ఏపీలో వివిధ ప్రాంతాలలో గృహ వినియోగ గ్యాస్ ధరల 930 నుంచి 979 కి పెరిగిందని అలాగే వాణిజ్య సిలిండర్ ధర 2.06 6. కు ఎగబడిందని గతంలో వచ్చిందే ఖర్చులతో పోలిస్తే రేట్లతో ప్రజలపై ఏకంగా 630 కోట్ల పైగా భారం పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒక గడిచిన 11 నెలలో వంట గ్యాస్ ధర రెండుసార్లు పెంచి గత ఏడాది ఏప్రిల్ చివరిసారిగా 50 రూపాయలు ఇప్పుడు మరో 60 రూపాయలు భారం ప్రజలపై వేసి ఉజ్వల పథకం ధరలు మాత్రమే పెంచలేదని ఆయిల్ కంపెనీలు ప్రకటిస్తున్నాయి మరోవైపు సిలిండర్ ధరలు భారీగా పెరగడంతో హోటల్లో రెస్టారెంట్లు ఆహార పదార్థాల తయారీ సంస్థలపై ప్రభావం పడటంతో ఆహార పదార్థాల రేట్లు విరిగిపోతున్నాయని ఆయిల్ కంపెనీల రేట్లు పెంచినప్పటికీ స్థానికంగా ప్రభుత్వం ప్రజలకు ఉపశమనం ఇచ్చి మార్గాన్ని అన్వేషించాలని వారు అన్నారు అలాగే గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై అధిక భారాలు మోపడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే 11 నెలలు రెండుసార్లు పెంచిన 110 గ్యాస్ ధరను తగ్గించకపోతే కేంద్రస్య ప్రభుత్వాలకు పుట్టకథలు ఉండవని జనాగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ నాయకులు చలపతి పెంచలయ్య బయమ్మ సునీత పెంచలమ్మ పుల్లమ్మ జూనియర్ అమ్మ తదితరులు పాల్గొన్నారు

## సీఎం జోక్యం చేసుకొని బ్రిడ్జి నిర్మాణం పూర్తికి నిధులు కేటాయించాలి

### రాస్తారోకోలో రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి డిమాండ్.



కడప. మహిన్యూస్. మార్చి:9: కడప నగరం ఎర్రముక్కపల్లి విశ్వనాథపురం మధ్య ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి పెండింగ్లో ఉన్న నిర్మాణానికి పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయాలని రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నాడు కడప నగరంలోని విశ్వనాథపురం రైల్వే అండ్ బ్రిడ్జి వద్ద సాధన కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయి పెండింగ్లో ఉందని దీనికి తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిఠాపురంలో గంటల్లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కడప నగరంలో పెండింగ్లో ఉన్న బ్రిడ్జి పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి పెద్ద ఎత్తున పన్నుల రూపంలో నిధులు వసూలు చేస్తోందని, కానీ మూడున్నర కోట్ల రూపాయల నిధులు విడుదల చేయటంలో జాప్యం చేయడం సమంజసం కాదన్నారు. జిల్లాలో ఉన్న ఉన్నత స్థాయి అధికారులందరికీ గత రెండు నెలలుగా విజ్ఞప్తి చేస్తున్నా ఇప్పటివరకు స్పందించకపోవడం సరైనది కాదన్నారు. 35 గ్రామాలు, 50వేల మంది ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్య పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదని ఆయన హెచ్చరించారు. కార్పొరేషన్ అధికారులు కౌన్సిల్లో మూడున్నర కోట్ల రూపాయల నిధులు మంజూరుకు తీర్మానం చేశామని చెప్పడం కేవలం మభ్యపెట్టే చర్యలు మాత్రమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కడప జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని సీఎం చెప్పిన మాటల్లో వాస్తవం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. మార్చి 30 లోపు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించక పోతే రిలే నిరాహార దీక్షలు చేపట్టడానికి సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. అప్పటికి కూడా సమస్య పరిష్కారం చేయకపోతే రైలురోకోలు, నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టే ప్రయత్నం చేస్తామని ఆయన హెచ్చరించారు.



ఈ రాస్తారోకో కార్యక్రమంలో అఖిలపక్ష, రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ నాయకులు రామమోహన్, దస్తగిరిరెడ్డి, నరసింహ, తిమ్మయ్య, రాజారెడ్డి, శ్రీరాములు, రామ్మోహన్ రెడ్డి, వీరబ్రహ్మం, నాగేశ్వరరావు, విజయమ్మ, అంకమ్మ, భవాని, లక్ష్మీ, యశోద, శివమ్మ, రవి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com